20 పేజీలు సంపుటి 3 సంచిక 16 (16 వ సం॥ ప్రచురణ) పక్ష పత్రిక జనవరి 20 '73 60 పైసలు

కాగడా

ముల్కీ బీభత్సం : సినిమా దేశభక్తుల మౌనం
ఘాటైన ఎడిటోరియల్ : రంజైన తాజావార్తలు
దేవదాసు కూడా పోషిస్తాను:శోభన్‌బాబు వెల్లడి
పరకాయప్రవేశం: స్పెషల్ న్యూస్: అవీ యివీ
ఎడిటర్స్‌మెయిల్ : మ్యూజింగ్స్ : కిచకిచలు



చర్చావేదిక

చక్కని తమాషా
కొడుకు కోడలు

రామాయణంలో తన పెళ్ళి రహస్యాన్ని దాచుకొని లోకానికి భర్త్రృ విహీనగా కనిపిస్తూ కొడుకును కష్టపడి పెర్లిన్ జమీందారుగా పెంచుకొన్నది జానకమ్మ కొడుకు ఎమ్మెస్సీ ఫస్టుక్లాసులో తప్పక పాసు కాగా, హిందీ విశారదుడై తన గంతులతో ఆటలతో పాటలతో జమీందారులాంటి గుమ్మడిగారి గుమ్మడి పండు లాంటి కూతురు శోభ హృదయాన్ని దొంగిలించి బెడ్రూమ్‌కు గుమ్మడ్ని తయారుచేయగా ధన వర్ణీకరణమును అధిగమించిన విశాలహృదయుడు గుమ్మడి జానకమ్మమీద సూర్యకుర్గమ్మ వేసిన నీలాప నిందనువిని తన కాబోయే లేదా కాబోయిన అల్లుడ్ని "నువ్వు అల్లుడివి కాగూడదు పో" పొమ్మన్నాడు. అప్పట, హీరో శాంతంగా "మా తల్లి పవిత్రురాలని నిరూపిస్తా నిజంనిరూపిస్తా"నని భీషణ ప్రతిజ్ఞ చేసేసి నేరుగా తల్లి దగ్గరి కొచ్చి ఆవిడను తిట్టి ఏనుగు తొండపు జల్లు వానలో ఫ్రేములో నుంచి వెలువడి తండ్రి అని తెలీకుండా తండ్రి కోర్టులోనే నిలబడి ఆయన ఇంటి బూరెల గంపలోకి తన్ను బడతాడు (కథకులేని కాళ్ళచేత).

గుమ్మడి కూతురుకు మరో అల్లుడ్ని నిర్ణయించబోగా టైటిల్ (కొడుకు-కోడలు) బలీయము కాగా కథానాయకి - బూరెల గంపలోనుంచి ఎగిరి లక్ష్మి అక్కయ్యగా వాలి, వీణను మీటుకుంటూ, చెల్లాయి-కమ్ స్నేహితురాలికి "ప్రేమ ప్రైమరీ పాఠాలు" నేర్పుతూ సినిమా టిక్‌గా విషాదించుచుండును!

కొడుకు, కోడలు (కాబోయిన) ఈ విధంగా కథాలీలవల్ల విషాద మానస, వీణా నాదములలో వుండగా;

భర్త భార్య కథ ఒక ఒడ్డుకు చేరడానికి జగన్నాథం (సత్యనారాయణ) శాయశక్తులా కృషి చేయును. (ఇతనికి-వేషము మార్చుకోవడానికి భూగృహము వేషము వేయడానికి పెట్టుడు గడ్డమును కలవు. దుష్టునకు భూగృహ ముండవలయును- సినీనీతి! మరో నీతి దుష్టునకు గడ్డ ముండవలయును!)

ఫార్ములా: సత్యనారాయణ + గడ్డము = జగన్నాథము(అన్న). జగన్నాథము — గడ్డము = సత్యం (తమ్ముడు?)

జగన్నాథం గడ్డంతో (గడ్డంతో కాదు-గడ్డం ధరించి కత్తితో చీకటిలో పెళ్ళాన్ని హత్య చేసి, గడ్డమును భూగృహములో తీసివేసి, భూగృహమునుండి వెలువడి, జగన్నాథాన్ని రామేశ్వర యాత్రకు పంపిన వాడై జగన్నాథం తమ్మునిగా హడావుడి పడి, తన యింట్లో చేరిన జానకమ్మను జడ్జీ భర్త (జడ్జీయే ఆవిడ భర్త) ఎదుట నిలిపి, జడ్జీ హృదయ మధనానికీ (ఆమెను



ఆడపిల్లల అందాలు పొద్దు తిరుగుడు పువ్వుల్లాటివి. తను ఎటు తిరిగినా అవి మాత్రం మనవైపుకే తిరిగి వుంటాయి నిండుగా నిరారుగా విప్పుకుని. పెదవుల్లో తళతళకే కాదు వెనకాల బలంగా కనిపిస్తున్న నడుం గీతకు కూడా ఓ పెయ్యవచ్చు! వర్ధమాన తార అపర్ణ!

ఎక్కడో చూసినట్లుందే, ఆ గొంతు ఎక్కడో విన్నట్లుందే, నేను అన్యాయం చేసిన (?) జానకిదాకాదా — అనేమార్కు), జానకమ్మకు కుంకుమ ధారణానికీ కారణ మౌతాడు!

గడ్డం జగన్నాథం భార్య చనిపోతూ, జేజమ్మకు (జానకమ్మకు) కథకు అవసరమైన ఒక రహస్యాన్ని తెలుపుతుంది. జానకమ్మకు వినక తప్పదు! తర్వాత తన కొడుక్కు చెప్పి కథ ముగిస్తుంది!


తదనంతరం కథ (కొడుకు కోడలు) వేగాతివేగంగా సుఖాంతపుగోల్ వైపు పరుగులిడుతుండగా, మధ్యలో రాజబాబు రమాప్రభ ప్లస్ రమణారెడ్డిల హాస్యరసములును కలవు కొన్ని!

"సుమలత" — తిరుపతి.

పుల్లయ్యగారూ! — 'దగా'

చిత్రం చివర్న రమాప్రభ చివరి మాటలు తిరగేసి మాట్లాడినట్లు "దగా" చేశాడు పద్మశ్రీ పుల్లయ్యగారు! చిత్రంలో కొద్ది కొద్దిగా సుపుత్రుడు వాసన వస్తుంది. అయినా ఈ చిత్రం ఆశించినంత బాగా లేదు. టైటిల్సు కలర్ మిక్సింగ్ ప్రేక్షకుల కళ్ళకు చాలా అపాయం. కలరులో చిత్రం తీయబోయేవారూ! కొంచెం గమనించండి. మాకు దేవుడిచ్చినవి రెండే కళ్ళు. లక్ష్మి పాత్ర చిత్రంలో లేకుండిన యడల అసలు మేం చిత్రం చూసినట్లే వుండేది గాదు. అయ్యో పాపం! అనిపించే పాత్ర లక్ష్మిది. రాజుబాబు; రమాప్రభ "టైపు" మార్చకుంటే అల్లు రామలింగయ్యకు లిఫ్ట్ యిచ్చి, రిటైర్ కావడం మంచిది. వాణిశ్రీ కూడా అంత సందర్భరహితమైన పాత్ర యివ్వలేదు. ఒక రకంగా శాంతకుమారియే కథానాయిక. యింతకూ ఈ చిత్రం బాగు లేదు. "దగా"!!!

—త్రివేణి రామకృష్ణ-కర్నూలు.



అంతవరకూ వచ్చాక అభ్యంతరం వుంటుందన్న ప్రశ్నకు అవకాశంలేదు. రాగాపోగా కాస్త ముఖం తిప్పుకోవడమూ సిగ్గభినయించడమూ అనుభవాలున్న ఆడవాళ్ళకి కాస్త సహజం. ఆ వయస్సు ఆడపిల్ల బిగింపులోపడ్డ మగాడు తొందరగా బయట పడడం సామాన్య విషయం కాదు. 'బంగారు మనసులు'లో సోఫామీదే కంగారు పడుతున్నాడు ప్రభాకరరెడ్డి! యిబ్బందే మరి!

★ అభిమానాలు హద్దులు దాటకూడదు;
★ రావణుడుగా నటిస్తేనే గొప్ప నటుడా?
★ నేనెవరిగురించీ ఆలోచించను: నాకు నేనే!
★ పుణ్యవతి హిట్టయితే నాడే హీరోనుగా!
★ రాముడూ కృష్ణుడూ దేవదాసూ అన్నీచేస్తా

-శోభన్‌బాబు



డబ్బున్న చోటే కన్నేస్తాడు దొంగ. సరుకున్న చోటే రేప్‌కు డిమాండ్ వుంటుంది. సరుకున్న చోట రేప్‌కు తలబడ్డవాడు వెనుకనుంచి గొడ్డలి నెత్తిమీద పడుతున్నా చలించడు. క్రిందేముందన్నదీ మరచిపోడు. విడిచి పెట్టడు. కె. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారి 'బంగారు మనసుల్లో' ప్రేక్షకుల హృదయాలకు దండిగా తిండి పెట్టగల రసవద్ఘట్టంలో జమున!

(అన్నపూర్ణా ఎంటర్ ప్రైజెస్ "శారద" ఔట్‌డోర్ షూటింగ్ సందర్భముగా రాజమండ్రి 'పంచవటి' హోటల్‌లో శోభన్‌బాబు అభిమానులతో ముచ్చటించిన ఇంటర్వ్యూ వివరాలు.)

"శోభన్‌బాబుగారూ! నేటి విద్యార్థులు కొంతమంది సినీ నటుల అభిమానం పేరుతోనూ అభిమాన సంఘాల పేరుతోనూ ఎక్కువ కాలాన్ని వృథా చేస్తున్నారు. చదువులపై శ్రద్ధ చూపక పాడయి పోతున్నారు. దీనిపై మీ అభిప్రాయం?"

"వాస్తవమే! అభిమానం అనేది హద్దులు దాటనంతవరకు ఫరవాలేదు. చదువులపై ప్రత్యేకమైన శ్రద్ధచూపుతూ తక్కువ సమయాన్ని సినిమాలపై వినియోగిస్తే తప్పు లేదు."

"మానవుడు-దానవుడు"లో జగన్ పాత్ర పోషించబోయే ముందు మీరెలా ఫీలయ్యారు?"

"నటించగలననే అనుకున్నాను."

"పౌరాణిక పాత్రలకు ఎన్. టి. ఆర్. ను మించినవారు లేరు అంటున్న సమయంలో 'నేనున్నాను' అంటూ మీరు ముందుకు రావడం మాకు చాలా ఆనందంగా వుంది. ఇప్పుడు మీరు ఒప్పుకున్న పౌరాణిక పాత్రలేమయినా వున్నాయా?"

"రాముడు వేశాను కదా? అతి త్వరలో కృష్ణుడు కూడా వేస్తాను....కృష్ణుడే ముందండీ? చాలా యీజీగదా!"

"రావణుడు వేయగలరా?"

"రావణుడు వేస్తేనే నటుడా!"

"సంపూర్ణ రామాయణం" ఎలా 'పే' చేసిందండీ?"

"బాగానే 'పే' చేసింది."

"మీరు మంచి మంచి పాత్రలే ఎన్నుకుంటున్నారా? బానర్ వేల్యూ వున్న నిర్మాతలు మీ దగ్గరకు వస్తే స్టోరీ వేల్యూ లేకపోయినా అంగీకరిస్తారా?"

"ఇప్పుడు వెరైటీ పాత్రలనే ఎన్నుకుంటున్నాను. 'తాసిల్దారుగారమ్మాయి' నిర్మాతల్నే ఉదాహరణకు తీసుకోండి! వాళ్ళకు బేనర్ వేల్యూ వచ్చింది. కనుక వారు 'తాసిల్దారుగారమ్మాయి' కంటే మంచి కథ కోసం వెతుకుతారు. సాధారణంగా బేనర్ వేల్యూ వున్న నిర్మాతలు మంచి కథలనే తీసుకోవడానికి ప్రయత్నిస్తారు."

"'తాసిల్దార్‌గారి అమ్మాయి' లో తండ్రి-కొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు కదా! మరి సమత చిత్రంలో కూడా అవే పాత్రలు వేస్తున్నారేం?"

"'తాసిల్దార్‌గారి అమ్మాయి'లో కొడుకు తండ్రిని ప్రేమిస్తాడు. కాని సమత చిత్రంలో కొడుకు తండ్రిని ద్వేషిస్తాడు. కనుక యివి పూర్తి వ్యతిరేక స్వభావం కల పాత్రలు."

"'తాసిల్దార్‌గారి అమ్మాయి' ఫంక్షన్‌లో ఎక్కువ మాట్లాడలేదేమండీ?"

"ఫరవాలేదే! బాగానే మాట్లాడాను కదా!!"

"'ఏక్ ఫూల్ దో మాలి' ఆధారంగా నిర్మింపబడిన 'వంశోద్ధారకుడు' విజయవంతం కాలేదు. కారణం? జెమినీ వారు నిర్మిస్తున్న 'ఆరాధన' కూడా హిట్ కాదేమోనని మా అభిప్రాయం!"

"హిందీ చిత్రం కలర్‌లో నిర్మింపబడి మన తెలుగు ప్రేక్షకులను కూడా విపరీతంగా ఆకర్షించింది. తెలుగు చిత్రం 'వంశోద్ధారకుడు' లో అంత ఆకర్షణ లోపించి దాని స్థాయికి తూగలేకపోయింది. 'ఆరాధన'కు ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను."

"నటుడు కృష్ణపై మీ అభిప్రాయం?"

"నేనెవరి గురించీ ఆలోచించను. నా విషయాలు నేను చూసుకుంటాను.... కృష్ణపై మీ అభిప్రాయం ఏమిటో?" ఒక అభిమాని జవాబు: "కృష్ణకు నటన లేదండి! ఏదో దళకొద్దీ కొట్టుకొస్తున్నాడు. 'డిష్కుం-డిష్కుం' చిత్రాలు ఎక్కువ నిలవ్వు."

"శోభన్‌బాబు అక్కినేని పార్టీ—కృష్ణ ఎన్. టి. ఆర్. పార్టీ అంటున్నారు. మీరేమంటారు?"

"నాకు పార్టీల్లాంటివి ఏవీ లేవు....కాని నాగేశ్వరరావుగారంటే నాకు ప్రత్యేకమైన అభిమానం వుంది."

"నాగేశ్వరరావుగారు మీకు త్వరలో 'నటభూషణ' బిరుదు యిస్తారని విన్నాము. నిజమేనా?"

"నిజమే!"

"బంగారు బాబు తుకారాం దేశం కోసంలలో అక్కినేనితో నటిస్తున్నారు. ఆ చిత్రాల్లో మీ పాత్ర లేమిటి?"

"బంగారు బాబులో చిన్న బిట్‌లో వాణిశ్రీతో షూటింగ్‌లో కనిపిస్తాను. తుకారాంలో మహావిష్ణువుగా నటిస్తున్నాను....'దేశం కోసం' సబ్జక్టే ఇంకా నిర్ణయం కాలేదు."

"హిందీ చిత్రం 'దుష్మన్' ఆధారంగా నిర్మింపబడుతున్న చిత్రంలో ఎలా నటిస్తున్నారు? మీరు యిప్పుడు నటిస్తున్న చిత్రాల్లో తప్పకుండా విజయవంతం కాగల చిత్రాలేమిటి?"

"'దుష్మన్' ఆధారంగా నిర్మింపబడుతున్న చిత్రం తప్పకుండా శత దినోత్సవం జరుపుకుంటుంది....'జీవితం' 'జీవన తరంగాలు' తప్పకుండా విజయవంతమౌతాయి."

"దర్శకుడు చెప్పిన మాటలను మీరు వింటారా?"

"దర్శకుడూ నేనూ యిద్దరం కలిసే చర్చించుకుంటాము."

"కొన్ని మీ చిత్రాల్లో సాంకేతిక నిపుణులు సరైనవారు వుండటం లేదు. ఈ లోపాన్ని మీ చిత్రాల్లో సరిదిద్దాలి."

"ఇప్పుడిప్పుడే ఒక లెవెల్ నుంచి మరో లెవెల్‌కు వెళుతున్నాను కదా!.... 1974 నుంచి ఈ లోపాన్ని సరిదిద్దగలను."

"'పుణ్యవతి'లో రామారావును డామినేట్ చేశారు కదా! కాని మీరు యిప్పటి స్థానాన్ని చేరుకోవడానికి టైము తీసుకుందేం?"

"'పుణ్యవతి' హిట్ అయి వుంటే అప్పుడే నా జాతకం మారి వుండేది!"

"మీరు క్రయిమ్ చిత్రాల్లో నటించరేం?"

"క్రయిమ్ చిత్రాలు యిదివరకు నుంచీ నటించి వుంటే నేను యిప్పటికే క్రయిమ్‌లో కూడా ఒక స్థానాన్ని పొందివుండే వాణ్ణి."

"మీరు ముందు ముందు అనేక తరహాల పాత్రలను పోషించి ప్రేక్షకుల మెప్పు పొందాలని మా కోరిక!"

"మీ ఆదరాభిమానాలు వుంటే....ఏ పాత్రనయినా చేస్తాను. రాముడు కృష్ణుడు వేస్తాను....దేవదాసూ వేస్తాను సలీమ్...మజ్నూ వేస్తాను. ఏదైనా...."

"ఏసుక్రీస్తు పాత్ర మీరు పోషిస్తారని విన్నాను. ఎప్పటినుంచి ప్రారంభిస్తారు?"

"ఇంకా నిర్ణయం కాలేదు. ఆ చిత్రం హిట్ అవుతుందన్న గ్యారంటీ లేదు. అది తియ్యాలంటే రిస్కే మరి!"

"ఏ. వి. యం. లో. కృష్ణతో నటిస్తున్నారు కదా! మీలో ఎవరిది ప్రధానమైన పాత్ర?"

"ఇద్దరిదీ ప్రధానమైన పాత్రే. నాది బరువైన పాత్ర!"

"మీరు కూడా స్వంత చిత్ర నిర్మాణం ప్రారంభిస్తారని ఆశిస్తున్నాము."

"ఇంకా టైముందిగా!"

మంచి కథలేని ఊకదంపుడు సోది రాణించదు
ఎడార్లూ కులూ లోయలూ నిర్మాతల్ని నిలబెట్టవు
జ్యోతిలక్ష్మి తొడల డాన్సులూ కుదుపులూ కూడా అంతే
లక్షలు వెచ్చిస్తున్నారు: ఏం సాధిస్తున్నారు ఫలితాలు?
తనకు నచ్చిందే గొప్పకథ: తాను తీసిందే కళాఖండం!

ఏమంటారు! కాదంటారా?

—మోహన్ కుమార్ (నందిగామ)



సైలర్‌కు అభినందనలు చెప్పొచ్చు అనిపిస్తోంది 'దాలిమిత్రుల కథ'లో యీ జయకుమారిని చూస్తే! అన్ని హంగులూ వున్న నిలువెత్తు ఆడపిల్లల రబ్బరు (స్పాంజి) బొమ్మలు విపరీతంగా అమ్ముడు పోతున్నాయట యిటీవల అమెరికాలో! జయకుమారి హంగుల్లో అంతకంటె నేచురల్ సౌకర్యాలెన్నో కనిపిస్తాయి యీ చిత్రం చూసి పరికిస్తే!

చిత్రకారుడు ఏదైనా దృశ్యాన్ని చూస్తే దానికి కుంచెతో రూపకల్పన చేసి తన హృదయంలో దాచుకుంటాడు. కవి తన భావానికి భాషతో ఒక రూపం తీసుకొస్తాడు. దీని అర్థం ఒక దానికి ఇంకొకటి ఆధారం. ప్రాణం. అలాగే మనం విజ్ఞానం కోసం, వినోదం కోసం చూసే సినిమాలకు ఆధారం ప్రాణం కథ. ఒక కథను అనేక విధాలుగా ప్రజలకు నచ్చేలా రూపకల్పన చేస్తేనే అది సినిమా అవుతుంది. చిత్రాలకు మూలమైన కథ మంచిదయితే మంచి సినిమాలు, బాగుండకపోతే చెడ్డ సినిమాలు వస్తాయి. ఇది సహజం.

'కథ' అనే అంశాన్ని మూలంగా తీసుకొని మనం మొత్తం చిత్ర పరిశ్రమను సమీక్షిస్తే అనేకానేకమైన చిత్రాలలో అనేకమైన మంచి చిత్రాలు వచ్చాయి. అనేకమైన మంచి చిత్రాలలో అనేకమైన మంచి కథల్ని చూసాం. ఆ సినిమాల్ని ఆ కథల్ని మనం జీవితాంతం మర్చిపోలేం. అత్యుత్తమమైన కథల్ని ఎన్నుకొని సినిమాలుగా నిర్మించిన నిర్మాతల్నీ దర్శకులనూ కూడా మనం మర్చిపోలేం. ఉత్తమ కథల్ని ఎన్నుకొని అత్యుత్తమమైన సినిమాలు నిర్మించి చలన చిత్రపరిశ్రమకే మార్గదర్శకులైన శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి, హెచ్. ఎం. రెడ్డి, స్వర్గీయ కె. వి. రెడ్డి గార్లను మర్చిపోవాలనుకున్నా మర్చిపోలేం. ఆ చిత్రాలకు సారథ్యం వహించిన వ్యక్తులు మహా వ్యక్తులు. మంచి కథలు ఎన్నుకోకుండా, ధనార్జన ఆశయంగా పెట్టుకొని లక్షలు పెట్టుబడిగా పెట్టి చిత్రాలు నిర్మించిన నిర్మాతలు కాల గర్భంలో కలసిపోయారు!

గత పదేండ్లుగా తెలుగు చిత్రపరిశ్రమ ఎక్కువగా నష్టాలకే గురి అవుతున్నది. అనేకమంది నిర్మాతలు కాలగర్భంలో కలిసిపోయారు. అయితే ఇక్కడొక విషయం గమనార్హం. అప్పటికీ, ఇప్పటికీ చిత్రపరిశ్రమలో చాలా మార్పులొచ్చాయి. అనేక విధాలుగా చిత్రపరిశ్రమ అభివృద్ధిచెందింది. ఇదివరకు సంవత్సరానికి.........30; 40 చిత్రాలు వస్తే ఇప్పుడు సంవత్సరానికి 70, 80 చిత్రాలు వస్తున్నవి. అంతగా అభివృద్ధి చెందిం దీ పరిశ్రమ. చిత్ర నిర్మాణానికి అవసరమైన సాంకేతిక విలువలూ అభివృద్ధి చెందినవి. నిర్మాతలకో సంఘం, నటీనటులకో సంఘం, ఇలా అనేక విధాలైన సంఘాలు ఏర్పడినవి. ఇలా అనేక విధాలుగా అభివృద్ధి చెందిందీ పరిశ్రమ. అయితే....ఇవన్నీ భౌతికమైన అభివృద్ధికి చిహ్నాలు. కాని అంతర్గతంగా అనేక విధాలుగా పతనమయిం దీ పరిశ్రమ. గత పదేండ్లుగా జీవితాంతం గుర్తుంచుకోదగిన చిత్రాలు ఒకటీ. అరా తప్ప అసలు లేవని చెప్పటానికి ఏ మాత్రం సందేహించి నవసరం లేదు. దీనికి కారణం ఉత్తమమైన కథలతో చిత్రాలు నిర్మించకపోవటమే అని చెప్పటానికి ఏమాత్రం సందేహించ నవసరం లేదు. చిత్రానికి ప్రాణం కథ అనే విషయం మర్చిపోయి చచ్చు కథలతో లక్షలు ఖర్చు పెట్టి పతనమైపోయారు! నేటి నిర్మాతల దృష్టిలో ప్రజలు శుద్ధ అమాయకులు. ఏ రాజస్థాన్ ఎడార్లో, కులూ లోయలో చూపించి ఏ జ్యోతిలక్ష్మి చేతనో, విజయశ్రీ చేతనో నాలుగు తొడల డ్యాన్సులు చూపిస్తే డబ్బు లొస్తాయి అనుకుంటారు! కాని ప్రేక్షకులూ ఎప్పుడూ అమాయకులు కారు. వారికి తెలుసు ఏది మంచి చిత్రమో, ఏది చెడ్డ చిత్రమో? ఆ ఉద్దేశ్యాలతో నిర్మించిన క్రయిమ్ చిత్రాలూ కథ లేకుండా నిర్మించిన తదితర చిత్రాలూ ఏమైపోయాయో నిర్మాతలు గుర్తుంచుకోవాలి! కథతో ప్రసక్తి లేకుండా కోట్లు ఖర్చు పెట్టిన పచ్చీస్ (ఎరౌండ్ ది వరల్డ్) రాజ్‌కపూర్ (మేరా నామ్ జోకర్) శంకర రెడ్డి (రహస్యం) ఏమైపోయామో కూడా నిర్మాతలు గుర్తుంచుకోవాలి. ఉత్తమ అభిరుచులుండి అత్యుత్తమమైన కథల్ని ఎన్నుకొని చిత్రాలు నిర్మించిన నిర్మాతలు మాత్రమే మనకు మిగిలారు శాశ్వతంగా. (అఫ్ కోర్స్! మరి కొందరు మంచి చిత్రాలు నిర్మించిన కళాభిరుచి కల నిర్మాతలు బి. ఎన్; హెచ్. ఎం; కె. వి; కడారు నాగభూషణం ఏమైపోయారు అంటారేమో...! కాని వారికి ఇప్పుడు ఫీల్డ్‌లో వున్న వ్యక్తులచేత గుర్తింపు లేకపోయినా అనేక మంది ప్రజల గుర్తింపు ఉంది. మరిచిపోవాలనుకున్నా భక్తపోతన వేమన గుణ సుందరి కథ మల్లీశ్వరి వందేమాతరం పెద్ద మనుషులు చిత్రాల్ని మర్చిపోలేం. ఆ నిర్మాతలు ఆ చిత్రాలతోపాటు శాశ్వతంగా గుర్తుంటారు!)

కాబట్టి ప్రజలు మంచి చిత్రాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఉత్తమ కథా చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. సంఘంలోని జీవితాలకు సంబంధించిన కథలలో కళాత్మకంగా ఉండే కథలతో నిర్మించిన చిత్రాలకు ఎప్పుడూ ఆదరింపు ఉంటుంది. జనరంజకమైన కథలు వుంటే ఏ రకపు చిత్రాలయినా సరే బాగానే ప్రదర్శింపబడతాయి. అభిరుచి క్రయిమ్ చిత్రాలయినా సరే! జానపదాలయినా సరే! కథదినోత్సవాలు జరుపుకొంటాయి. జానపదచిత్రాల్లో వెరైటీ కలిగిన గుణసుందరికథ పాతాళ భైరవి కంచుకోట తదితర కొన్ని చిత్రాలు ఎంత బాగా ప్రదర్శింపబడ్డాయోగమనార్హం. ఉత్తమ కథాచిత్రం ''పండంటి కాపురం'' ముందు మేనకోడలు అబ్బాయిగారూ అమ్మాయిగారూ కలవారి కుటుంబం కన్న తల్లి వింతదంపతులు మాతృమూర్తి చిత్రాలు ఎంతగా పరాజయం పొందాయో అందరికి తెలుసు!

నేడు సినిమా పరిశ్రమ ఒక పెద్ద వ్యాపారము. అనేకానేక మంది నిర్మాతలు ఫీల్డ్‌లోకి వస్తున్నారు. చిత్రాలు తీస్తున్నారు. ఇంకా అనేక విధాలుగా అభివృద్ధి చెందాలీ పరిశ్రమ. అనేకమైన మంచి కథల్ని కళాఖండాల్ని మనం ఫ్యూచర్‌లో చూడాలి. మన నిర్మాతలంతా ఒక విషయం గుర్తుంచుకోవాలి. సినిమాలు హిట్ అవటానికి ప్రధాన కారణం మంచి కథ. కథా సంవిధానంలో ఉన్న బిగువును బట్టే చిత్ర విజయం ఆధారపడి ఉంటుంది. ఆ కథలు సంఘానికి సంఘంలోని (మన) జీవితాలకూ సంబంధించిన కథలయి వుంటే ఇంకా మంచిది. కథలు లేకుండా మీరు కోట్లు వెచ్చించినా హిట్ కావు. కథలు లేకుండా రెండు తొడల డ్యాన్సులూ కులూ లోయలు ఎన్నివున్నా ప్రయోజనమున్నాయా! అసలు కథాబలం ఉంటే కులూలోయలే అక్కరలేదు. మా ఊరిప్రక్కన పల్లెగిరి కొండలయినా చాలు! మంచి కథల్ని క్రియేట్ చేయటానికి అనేకమంది తెలుగు రచయిత లున్నారు. వాళ్ళందరిచేతా మన జీవితాల్లోంచి ఉట్టిపడే కథల్ని వ్రాయించి సినిమాలు తీయండి. అప్పుడు మన పరిశ్రమ పదికాలాలుపాటు నిల్చిపోతుంది. మంచి సినిమాలు తీయండి. జీవితాంతం ఆ సినిమాలు ప్రజలు గుర్తుంచుకొంటారు. అంతేగాని కథలు లేకుండా తెలుగు చిత్ర పరిశ్రమచెడిపోయింది—ఈఫీల్డ్‌లో పిక్చర్ తియ్యలేము. అని వాపోతూ పత్రికలలో ప్రకటనలిస్తే ప్రయోజనం లేదు. •

విప్లవాలు

"కాగడా సమీక్షలలో పస తగ్గి పోతోంది"


కాగడా సమీక్షల్లో పస తగ్గిపోతోందనీ కాగడా కూడా పెద్ద పత్రికల్లా కొన్ని చిత్రాలకు భట్రాజు పొగడ్తలు మొదలు పెట్టిందనీ ఉదాహరణలు పేర్కొంటూ కొంత మంది అభిమాన పాఠకులు నిశితంగా హెచ్చరిస్తున్నారు. కాగడాకు ఒక ప్రత్యేకత వున్నదనీ, ఆ ప్రత్యేకత తమ దృష్టిలో కలకాలం వుండేలా చూసుకోమనీ మరికొందరు వ్రాశారు. లోకోభిన్నరుచిః అన్నారు. ఒకరికి నచ్చినవి యింకొకరికి నచ్చకపోవచ్చు. ప్రజలకు విపరీతంగా నచ్చినచిత్రాలు కొన్ని కాగడాశర్మకు నచ్చకపోవచ్చు. శర్మకుబాగా నచ్చిన చిత్రాలు పాఠకుల కంతగా రుచించక పోవచ్చు. పాఠకులకు జవాబుగా కాగడా శర్మ యీ తర్కం చెప్పవచ్చు. కాని పాఠకుల అభిప్రాయాల్లో కొంత నిజం లేకపోలేదనీ, అప్పుడప్పుడు ఎంత పెద్దా పరిశ్రమలో వున్నాం గనుక మరికొంత చెడకతప్పడం లేదనీ నిజం ఒప్పుకుంటున్నాం. సినిమా నిర్మాతలకంటె సినిమా ప్రకటనలకంటె చాలామంది తాత్కాలికంగా చూపించే అభిమానాలకంటె శాశ్వతమైన అభిమానం పాఠకులదిగా ఒప్పుకుంటూ యికముందు మాకు తెలిసినంతవరకూ సమీక్షల్లో మెరమెచ్చులకు అవకాశం ఏర్పడ నివ్వమని సవినయంగా మనవిచేసుకుంటున్నాము. ఈ కన్‌ఫెషన్నుకూడా మా అభిమాన పాఠక లోకం మరింత అభిమానంతో స్వీకరించి ఆదరిస్తుందని మా నమ్మకం!

పండంటికాపురం రజతోత్సవం ఆ సంస్థలో వ్యక్తులే రాలేదు

6 వ తేదీని పండంటికాపురం చిత్రానికి కృష్ణ మద్రాసులో రజతోత్సవం జరుపుకున్నాడు. కాగడాకు యిన్విటేషన్ పంపించారు గనుక కాగడాకూడా ఒక శుభాకాంక్షల టెలిగ్రాం యిచ్చి వూరుకుంది. రజతోత్సవం చాలా డల్‌గా జరిగిందనీ, అంతగా జనం రాలేదనీ, ఎక్కడా ఆ ఉత్సాహం కూడా అంతగా గోచరించలేదని పాల్గొని వచ్చిన ప్రతి ఒక్కరూ చెప్పుకున్నారు. వహీదా రహిమాన్ బహుమతుల ప్రదానం చేసిందట. శ్రీ రామారావుగారు వచ్చి కొంత సేపు కూర్చుని వెళ్ళిపోయారట. కథకుడూ పార్ట్నరూ అయిన శ్రీ ప్రభాకరరెడ్డిగాని రచయిత శ్రీ సూరిగాని దర్శకులు లక్ష్మీదీపక్‌గాని ఎవరూ ఉత్సవానికి వచ్చి పాల్గొనలేదట. చివరికి కొంతమంది టెక్నీషియన్స్ కూడా గైరు హాజరయినట్టు వార్తలు. శ్రీ ప్రభాకరరెడ్డికీ కృష్ణకూ ఆ సంస్థలో వ్యవహారం బెడిసినట్టు యిదివరకే పరిశ్రమ అంతా పాకింది వింత వార్తే. యీ సంఘటన ఆ ప్రచారాన్ని ధృవీకరించింది. పండంటికాపురం స్టిల్సుగాని ప్రకటనలుగాని కాగడా కివ్వకపోవడంలో ఒక 'స్ట్రేటజీ' వున్నట్టు శ్రీ ప్రభాకరరెడ్డి అలనాడు కృష్ణ ఎదుటే వెల్లడించారు. అయితే ఆ రోజు ఆ ప్రకటనల విషయం తెలుసుకుందుకు కాగడాశర్మ అక్కడకు పోలేదు. విజయ నిర్మల దర్శకత్వం వహిస్తున్న మళయాళ చిత్రం రషెస్ చూపించడానికిగాను కృష్ణ స్వయంగా శర్మను బండిపంపి పిలిపించుకున్నాడు. ఆ సందర్భంలో ప్రభాకరరెడ్డి చెప్పిన 'స్ట్రేటజీ' మాట చాలా బాధ కలిగించింది శర్మకు. 'అదేంమాట?' అనలేదు కృష్ణకూడా! ఈ సంఘటనా సంభాషణా నవ్వుతాలుగా ఒదిలేసి సినిమా చూసిరావడం ఆ దంపతులకు (కృష్ణ విజయనిర్మల) కొన్ని సలహాలు చెప్పడం కూడా జరిగింది అతి మామూలుగా! ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే ఆ 'స్ట్రేటజీ' అన్న మాట ఎక్కడ ఎవరినుంచి నిజాయితీగా బయట పడిందోగాని యీ రోజు అదే 'స్ట్రేటజీ' ప్రభాకరరెడ్డి పట్లకూడా సార్థకమయింది. కృష్ణకూడా ఒకటి నేర్చుకోవాలి. ఏదైనా మనసులో వుంటే అది తను అనడం నేర్చుకోవాలిగాని మరొకరిచేత అనిపించకూడదు. ఆ మాటలతో తాను ఏకీభవించ లేకపోతే వెంటనే ఖండించాలి. తాడెక్కే వ్యక్తిని తలదన్నే వాళ్ళుంటారనీ కాలం అన్నది ఒక చక్రభ్రమణం అనీ తెలుసుకోవాలి. నిజానికి ఏమాటకామాట అనుకోవలసివస్తే ఒక్క కాగడా శర్మను గుర్తించకపోయినంత మాత్రాన తనకు అపఖ్యాతి కాదు. కాని రజతోత్సవం సంఘటన (వారెవరూ రాకపోవడం) మాత్రం తనకు ప్రతిష్ఠాకరం కాదు. ఎవర్ని ఎవరు ఏం చేశారన్న దాన్నిగురించి జనం రకరకాలుగా చెప్పుకుంటారు. నవ్వుకుంటారు!

ఆంధ్రోద్యమంలో ఆంధ్ర కళాకారుల ప్రకటన

ఆంధ్రదేశంలో ఒక రకం ప్రజా విప్లవం ప్రారంభమై దాదాపు మూడు మాసాలు అవుతోంది. సమ్మె చేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు కటకట పడిపోతున్నాయి. ప్రజలు ఉద్యమమే దీక్షగా ఇల్లూ వాకిలీ అన్నీ వదిలిపెట్టి శపథాలు చేసి గెడ్డాలు పెంచుకుని పోరాటం సాగిస్తున్నారు. కాల్పులు - రక్తపాతం-సామాన్య ప్రజానీకపు హాహాకారాలు-బంద్‌లు వరుస వరసగా సాగిపోతున్నాయి. నానాటికీ ఆంధ్రుడు చెక్కు చెదరని ఉక్కు పిడుగై పరి పంథి బలాల వూపిరి పిండడానికి కంకణబద్ధుడై పోతున్నాడు. ఇట్టి తరుణంలో—చీటికీ మాటికీ మాట్లాడితే ప్రజోద్ధరణకు ఆంధ్రదేశం పరుగులు తీసే సినిమా కళాలోకం యిప్పుడేం చేస్తోంది? అని గత సంచిక కాగడాలో హెచ్చరించాం. కాగడా కున్న అసాధారణ ప్రజా బలం విద్యార్థి బలం యీ పరిశ్రమకు



కాగడా సమీక్షల్లో పసలేదు-నిజమే
పండంటి కాపురం-కొందరు రాలేదు
ఆంధ్రోద్యమం - తారల ప్రకటన!

తెలియనిది కాదు. అందుకు తోడు విద్యార్థి సోదరులు దినపత్రికల్లో యీ కళాకారుల్ని హెచ్చరించారు కూడా. శ్రీ చేబియ్యం లక్ష్మీనారాయణ (తిరుపతి విద్యార్థి కార్యాచరణ సమితి నాయకుడు) ఆంధ్రపత్రికలో "ముందు ముందు మీకు ఆంధ్రదేశంలో ఏ సన్మానాలూ సత్కారాలూ జరుగుతాయో వూహించుకోమని హెచ్చరిస్తున్నాము" అని వ్రాసిన లేఖతో "కళాలోకం" కళ్ళు తెరచింది. అంతవరకూ యిటు ఆంధ్రుల్ని సమర్థిస్తే తెలంగాణాలో వ్యాపారం సాగదేమోనన్న భయం. అటు సమైక్యాంధ్రను సమర్థిస్తే యిటు ఆంధ్రదేశంలో మంచి నీళ్ళు పుట్టలేమోనన్న భయం. అందుచేత గోడమీది పిల్లి వాటంగా గుమ్మడిగారి చేత ఒక ప్రకటన యిప్పించింది యీ సోకాల్డు 'కళాలోకం'! (ఎడిటర్స్ మెయిల్ కూడా చూడండి) తొలినుంచీ దేశాన్ని ఆదుకుంటున్న హీరోలు ఏమయారని ఇప్పుడు గుమ్మడిగారు ప్రకటన విడుదల చెయ్యాల్సి వచ్చింది? ఒకవేళ కళాకారుల తరపున బాధ్యత గల వ్యక్తిగా శ్రీ గుమ్మడి ప్రకటన విడుదల చేసినా హీరోలు కూడా తలో ప్రకటనా యివ్వడానికి ఏమి ఆటంక మొచ్చింది? ఇది ప్రజల సమస్య కాదా? ప్రజలు దారుణ సంక్షోభంలో కుమిలి కృశించి బాధలు పడడం లేదా? ప్రభుత్వాలు వూనుకున్న "ప్రజలకే" వీరు టూరు బయలుదేరి పదేసి లక్షలు వసూలు చేసి యిచ్చి రాగలరా? యీ ప్రశ్నలకు కళాకారులు సమాధానం చెప్పాలి. "అడిగితే పది రూపాయలు యిస్తాం" అని తప్పించుకుంటే పుచ్చుకునే బుద్ధిహీనుల్ని నిందించవలసి వస్తుంది. ఆంధ్రోద్యమం ఆగదు. ఆంధ్రోద్యమం "హృదయం" లేని ముష్టితో సాగదు. ఇది కాగడా శర్మ ఆవేశంగానూ అర్థం లేని ప్రలాపనగానూ సినిమా కళాకారులు తీసుకోక ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడే వరకూ ఆంధ్రుల వెన్ను తట్టి నిలబడాలి. నాడే ఆంధ్రత్వానికీ యింతకాలంగా చేస్తున్న "ప్రజాసేవ"కూ అర్థం వుంటుంది. ప్రతి కళాకారుడూ ఆర్థికంగానే కాదు అంగ బలంగా కూడా ఆంధ్రదేశపు ప్రజల మధ్య నిలబడవలసిన అత్యవసర సమయ మిది. కళాకారులకు కులమత రాజకీయాలతో నిమిత్తం వుండకూడదంటూనే గుమ్మడి గారు తను కళాకారుల తరపున యిచ్చిన స్టేట్‌మెంటులో "అయినప్పటికీ యిది ప్రజాస్వామ్యం గనుకనూ ప్రజలే ఇప్పుడు ప్రభువులు గనుకనూ వార్ని అనుసరిస్తున్నాం" అన్నారు. సెహభాష్! అందుకే అంటున్నాం-ముక్తసరి ముద్దుల మాటలతో ముచ్చటైన ప్రకటన లివ్వక రేపు జరుగబోయే ప్రజా చైతన్య స్రవంతిలో నడుములు బిగించి పాల్గొమ్మని! అయితే మాకు గ్లామరు వుంది. మేము ప్రజల మధ్యలో చీటికీ మాటికీ నిలబడితే గ్లామరు ఎలా బ్రతుకుతుంది? అన్న ప్రశ్న కిక్కడ తావు లేదు. యీ మహా చైతన్యంలో-యీ ప్రజోద్యమంలో మీరూ ఒకరు. మీ గ్లామర్ను యీ పరిస్థితుల్లో ఎవరూ పట్టించుకోరు. విజయం సాధించిన రోజున గ్లామరు పెరుగుతుందే గాని తరగదు- తగ్గదు-అని హెచ్చరిస్తున్నాం. ప్రజలకు అవసరమైన నాడు ఆర్థికంగానేకాదు-ఆంగికంగా కూడా ముందుకు వచ్చిననాడే మానవ జీవితం పరమార్థంతో సార్థకమౌతుంది. పత్రికల్లో వచ్చిన హెచ్చరికలు చూసి మనస్సుల్లో కారాలూ మిరియాలూ నూరుకుంటూ పైపైకి స్టేట్‌మెంట్సు యిచ్చి ప్రయోజనం లేదు! *

సైడ్ లైట్స్

కాగడా సంక్రాంతి ప్రత్యేక సంచిక ప్రచురిద్దామనుకున్నాము. కాని ఆంధ్రదేశానికీనాడు లేని సంక్రాంతి మనకేల అనిపించింది పరిస్థితులు చూస్తే. "ఎక్కడా పోష్టాఫీసులు లేవు. బేంకులు లేవు. డబ్బు ఎలా పంపించగలం? అదీగాక దుకాణాలు లేవు. వసూళ్ళు లేవు. కలక్షన్స్ రావడంలేదు, ఏం చెయ్యగలం?" యివి కొంతమంది ఏజంట్ల లేఖలు. "ఏడవ తేదీ నుంచి పదమూడవ తేదీవరకూ కొత్త బుకింగ్సు (పార్శిల్స్) వుండవు. పత్రికలు కూడా తీసుకోలేము" యిది రైల్వేవారి హెచ్చరిక. దానా దీనా ఏజంట్లనుంచి సకాలంలో డబ్బు చేరకా రైల్వేవారు పార్సిల్స్ బుక్ చెయ్యనన్నందునా సంక్రాంతి సంచికగా వేద్దామనుకున్న 'కాగడా' గోవింద కొట్టింది! ఆ తర్వాత నాలుగు రోజులు సెలవులు వచ్చాయి. వెంటనే 16 న పని ప్రారంభించాము. యీ సంచికను జనవరి 21 లోగా పాఠకులకు చేర్చాలన్న మా ఆవేదన వల్లనే సరైన మేటరు వున్నా లేకపోయినా డిస్పాచ్ చేసేశాము. ఎందుకంటే బి. వి. సుబ్బారెడ్డిగారిచ్చిన హెచ్చరిక మేరకు తిరిగి 21 నుంచి సంక్షోభం వుండవచ్చునన్న ఆలోచనమేరకు. కాగడా వెనుక లక్షలులేదు. కార్లులేవు. వేన్లు లేవు. విమానాలులేవు. కాగా సకాలంలో పత్రిక పాఠకులకు చేర్చడం (రైళ్ళు లేనప్పుడు) కష్టం. ఏజంట్లు ఏ యిబ్బందులు పడైనా సకాలంలో డబ్బు పంపించిన నాడూ పత్రిక పూర్తయిన వెంటనే రైళ్లు బుక్కింగులూ వున్ననాడే 'కాగడా' వంటి పత్రికలు బ్రతుకుతాయి. సకాలానికి పాఠకుల చేతుల్లోకి చేరతాయి. అందుకు ఏజంట్లూ పాఠకులూ సకాలంలో సహకరించిననాడే సకాలంలో ఎల్లా పార్సిల్స్ త్రోసెయ్యగలం అనిమేము (కాగడా) ఆలోచించుకుంటాము. అభిమానులకు యిదొక ముఖ్య అభ్యర్థనగాభావించి సహకరించగలరు!

* * *

ఆంధ్ర ప్రజలకు అతి వ్యావహారిక భాషను ఏమాత్రం నింద్యంకాకుండా నేర్పిన మహనీయుల్లో శ్రీ కొవ్వలి ఒకరు. కొవ్వలి లక్ష్మీనరసింహారావు నవలలు చదవని కుటుంబం ఆంధ్రదేశంలో లేదు. ఉత్సుకత రేకెత్తించి పది నవలలు చదివితేమరో పాతిక నవలలకోసం ప్రజల్ని పరుగులు పెట్టేలా చేశారాయన తన అనుపమానమైన సాధారణ శైలితో. కాని చలం లాగే శ్రీ కొవ్వలి కూడా కొంతకాలం ఆంధ్ర

పెళ్ళాం పొరుగూరుకు పోయినప్పుడు మొగుడు కొనితెచ్చుకుని పదిలంగా చదువుకుని 'ఆహా' అనుకునేవాడు! కాని నిజం చెప్పాలంటే చలానికున్నంత ప్రతిఘటన కొవ్వలికి లేదు. బేరీజు వేసుకుంటే మొగుడు పెళ్ళాలు ఒకటైపోయేవారుకూడా! చలం రచనల్లో భాష 'పచ్చి'గా నడిస్తే కొవ్వలి రచనల్లో కాదనలేని వాస్తవం సాధారణ మానవ మనస్తత్వం తొంగిచూచేవి. పంచకావ్యాలు పఠించిన వాళ్ళుకూడా కొవ్వలి భాషనూ ఎక్స్‌ప్రెషన్‌లోని యీజ్‌నూ అభినందించేవారు. ఆరాధించేవారు. సంస్కృతం తప్ప మాట్లాడవా? అని అనేకమంది చేత చిన్నప్పుడు హేళన చెయ్యబడ్డ కాగడాశర్మ సంస్కృతం మరచిపోయి యీ రోజున యీ సర్వసాధారణ భాషకు అలవడిపోయాడంటే అది నిజంగా శ్రీ కొవ్వలి చలంగార్ల భిక్ష! శ్రీ కొవ్వలికి జనవరి 15 న మద్రాసులో వైభవోపేతంగా షష్టి పూర్తి జరిగింది. యీ కుర్రాడు మరో మూడు షష్టిపూర్తులైనా మన మధ్య జరుపుకుంటాడన్న ఆశ కాగడాకు పుష్కలంగా వుంది. ఆ మహనీయుడికి నమస్కారాలు.

* * *

జనవరి తొలి వారంలో-ఆంధ్రదేశంలో సాగుతున్న అమానుష హత్యాకాండల్ని వినలేక-శ్రీ చలం తన ఊర్వశితో కలిసి లండన్‌కు పారిపోయాడు! 'దేవుడమ్మ' రిలీజ్‌ను కూడా త్యాగం చేసేశాడు. దంపతులిద్దరూ రేపు లండన్ వెడతారనగా నిర్మాతగా మారి 'కాలం మారింది' తీసిన జర్నలిస్టు వాసిరాజు ప్రకాశం పత్రికల వారందర్నీ పిలిచి వారికి ఒక విందు యిచ్చారు. విందులో యింగ్లీషు తెలుగు మలయాళం కన్నడం వగైరా భాషలకు చెందిన 'పెద్ద పత్రికల' వారందర్నీ పిల్చి గొప్పగా మాట్లాడించారు ప్రకాశం. "నేను ఆంధ్రదేశం పరిస్థితిని చూడలేక లండన్ పోతున్నాను" అని చలంగాని శారద గాని అనలేదు. అది నిజం. పై వాక్యాలు కాగడా వూహాగానాలు మాత్రమే. పెద్ద పత్రికల వారికి అభినందనల్లో సమకూడేంత విస్మృతమైన భాష చిన్న పత్రికలవారికి రాదు అన్న సంగతి శ్రీ ప్రకాశానికి తెలుసు గనుక అభినందనలన్నీ అనంతంగానే సాగాయి. ఫిలింఫేర్ రామానుజం లండన్‌లో చలి ఎక్కువ గనుక ఏమేమి పట్టుకువెళ్లాలో దగ్గర్నుంచీ చలానికీ శారదకూ సందేశమిచ్చారు. ఆయన అంతకు ముందు వెళ్ళొచ్చారట. అదీ విశేషం!



'నిండుకుటుంబం' నిశ్చింతగా సాగడానికి కావలసిన హంగులన్నీ పుష్కలంగా కనిపిస్తున్నాయి శ్రీమతి జమునలో. కాదని బయటకుపోయే మగవాణ్ణి మాత్రమే సందేహించాలి!

కాగడా ఎందుకు సకాలంలో చేరడం లేదు?
వ్యావహారిక భాషకు భిక్షపెట్టిన శ్రీ కొవ్వలి!
"ఎలావుంది మీ పిక్చరు?-'20 లక్షలు చేస్తుంది'
'హాఫ్ నిక్కరుతో వచ్చాను-యింతవాణ్ణయాను'
ప్రత్యేకాంధ్ర - పాఠకులకు ఏజంట్లకూ విజ్ఞప్తి!


అయిపోయాను" అన్నాడు చలం తన ప్రసంగంలో. కనుక ప్రముఖ హీరో కావాలనుకునే వాళ్ళంతా స్వంత పిక్చర్లు తీసుకోవడం ఎంతైనా అవసరం. అది నీతి! చలం శారదా ప్రస్తుతం లండన్‌లో హాయిగా వున్నారు.

* *

తెలుగు సినిమాలు చాలా అధ్వాన్నంగా తగులడుతున్నాయి. కొన్ని సినిమాలు ప్రెష్ షోలు వేస్తే ప్రెస్ వాళ్ళు బలికి మేకపోతు వెడుతున్నట్టుగా వెడుతున్నారు. మధ్యలో లేచి వచ్చేద్దామంటే గుమ్మంలో నిర్మాత

అన్నామా పదిమందిలో కొడతాడు. "చాలా బాగుంది. అద్భుతం!" అన్నామా తదితర ప్రేక్షకులు గొల్లుమంటారు. తీరా చేసి ఆ సినిమా రిలీజైతే రెండోవారం దగ్గర్నుంచీ యిరవైయ్యోవారందాకా దినపత్రికల్లో ప్రకటనలే. ఎక్కడ ఆడుతున్నాయో ఆ పరమాత్మడికి కూడా తెలియదు. కానీ సినిమాలు విజయవాడలోనే మూడో వారంలో ఆ థియేటర్నుంచి ఎత్తేసి తదితర హాల్సులో పదవవారం నడిపించడం కూడా జరుగుతోంది. పత్రికల్లో "10 వ వారం" అని పెద్ద ప్రకటన! "పాపం-యీ నిర్మాత

మ్యూజింగ్స్



పాలెపు నరసింహం


సీతారామరాజు చిత్రాన్ని నిర్మిస్తానని ఆ మధ్య శ్రీ డి. ఎల్. ప్రకటించారు. ఆ ప్రకటనల తరువాత, మళ్ళీ డి. ఎల్ ను గురించి కాని సీతారామరాజు గురించి కాని, వివరాలు మనకి తెలివు. లోగడ యిలాగే రారాజు తీస్తానని రంగారావుగారూ, దేవదాసు తీస్తానని తరాచందూ, ఛత్రపతి శివాజీ తీస్తానని బి. ఎస్. రంగా ప్రకటించి వున్నారు. వీరి ప్రయత్నాలన్నీ ప్రకటనలతోనే ఆగిపోయినాయి. సీతారామరాజు చరిత్రను ఒక చిత్రంగా తీయగల సాహసం కలవాడు డి. ఎల్ అనడంలో సందేహమేమీలేదు కాని, శ్రీ డి. ఎల్ ప్రయత్నాలు ఒక పంచవర్ష ప్రణాళికగానో దశవర్ష ప్రణాళికగానో రూపొందవచ్చునని భయపడుతున్నాను. అసలే తెలుగు విద్యార్థులు తెలివి మీరివున్నారు. అసలింతకీ సీతారామరాజు ఎవరు? అని మన విద్యార్థులు ప్రశ్నించేలోగానే త్వరపడి శ్రీ డి. ఎల్. యీ చిత్రాన్ని పూర్తి చెయ్యగలరని ఆశిస్తున్నాను!

* *

ఆరుద్రను సన్మానించారు రామచంద్రపురంలో. ప్రధానవక్త శ్రీ యింద్రగంటి హనుమచ్ఛాస్త్రి మాట్లాడుతూ "రుద్రాభిషేకం జరగడం సామాన్యలోకంలో. కాని నేడు జరుగుతున్నది ఆరుద్రాభిషేకం" అని చమత్కరించారు!

* *

తెలుగు నాటకాల గురించి రాయాలంటే రక్తకన్నీరు గురించో, మరో మొహంజోదారో గురించో, కీర్తిశేషుల గురించో రాయాలి. లేదా కురుక్షేత్రం గురించి కాని, చింతామణి గురించి కాని రాయాలి. యివి యిక్ష్వాకుల కాలంనాటి నాటకాలు. వీటి గురించి కొత్తగా యివాళ రాయడానికేమీ లేదు. మనలో మంచి నాటకాలు వ్రాయగల రచయితలు సినిమాల్లో చేరి నాటకాల సంగతి మరచిపోయినారు. ఒక వేపున తమిళులు వియత్నాంవీడు, ఎదిరిపీగల్, తంగపతకంవంటి సాంఘికనాటకాలతోనూ, లంకేశ్వరన్ విశ్వామిత్రవంటి పౌరాణిక నాటకాలతోనూ, రాజరాజ చోళన్ వంటి చారిత్ర్యకాలతోనూ, ఒక్క తమిళ దేశపు ప్రజలనేకాక యితర రాష్ట్రాలలోని ప్రేక్షకులను సైతం దిగ్భ్రమపరుస్తూంటే, మనం ఆంధ్రులం మాంధాతల కాలంనాటి 'కురుక్షేత్రం' చూసి ఆనందిస్తున్నాము! మానవుడు వీనస్ లో, మార్సులో రోదసీ రహస్యాలను అవగాహన చేసుకోవాలని యత్నిస్తున్న ఈ సూపర్ యుగంలో కూడా మనం చింతామణి వేశ్యయా! భక్తశిఖామణియా? అని వ్యాసాల్లో చర్చించుకుంటున్నామంటే, యిక తెనుగు నాటకరంగానికి భవిష్యత్తు అనేది వున్నట్లుగా తోచదు. నాటకాలు సినిమాలు రావడంతో ఒకప్పటి కళాస్వరూపమైన 'తోలు బొమ్మలాట' ఔట్ ఆఫ్ డేట్ అయినట్లు మరి కొన్ని సంవత్సరాలుపోతే, తెలుగు నాటకమనేది ఒక 'బ్రహ్మపదార్థం'గానూ, ఒక అపురూపమైన మ్యూజియం వస్తువుగానూ నిలచిపోయే ప్రమాదం ఏర్పడవచ్చును!



పైకి చూసి ఆనందించమంటున్నారు మనల్ని శ్రీ కె. ఎస్. రెడ్డి. గ్లామరుకే కాదు విషాదానికూడా నన్ను మించినవాళ్ళున్నారా—నా ముఖం చూపి చెప్పండి అంటోంది జమున! కాని నిజం చెప్పండి—మన దృష్టి ముఖం మీదకు పోమ్మంటే మాత్రం పోతుందా యీ స్టిల్ లో! విషాదంగా వున్నప్పుడే ఆడపిల్లల సౌష్టవాలు మరింత బలం పుంజుకుంటాయని నిరూపించబోతోంది కె. ఎస్. రెడ్డి విడుదలచేస్తున్న 'బంగారు మనసులు' చిత్రం!


* *

ప్రతిభకల నటులకి, డైలాగులు రానవసరం లేదని మూకీ చిత్రాలలో నటించిన ఛార్లీ చాప్లెన్ నిరూపించారు. ప్రతిభచాలని తారల చేత రసవంతమైన డైలాగులు చెప్పించినా సన్నివేశాన్ని రసాభాసు చెయ్యగలరని నేటి మన (కొందరు) తారలు ఋజువు చేస్తున్నారు!

* *

వీనస్-మహీజావారి బాలభారతం ఒక రంగుల స్వప్నం. ఒక సుందర కావ్యం. ఈ చిత్రాన్ని డైరెక్టు చేసిన కామేశ్వరరావుగారు పౌరాణికచిత్రాలు నిర్మించడంలో తెలుగువాళ్ళకు తెలుగువాళ్ళే సాటి అని మరోసారి నిరూపించడమే కాకుండా, లోగడ ఛాలెంజీ చేసిన యం. ఎస్. రెడ్డిగారి మాట నిలబెట్టారుకూడా. పింగళి మల్లాది సముద్రాల (సీనియర్) గార్ల తరువాత అంతటి దీక్షతో ఏకాగ్రతతో పురాణ చిత్రాలకు సంభాషణలు వ్రాయగలవారెవరున్నారు మనకు? అని సందేహించిన నావంటి వారిని తన రసవంతమైన సంభాషణలతో విస్మయపరిచారు ఆరుద్ర. శ్రీ ఆరుద్ర ప్రతిభకు ఒక చిన్న ఉదాహరణ: సంతర్పణల్లోనూ, సమారాధనల్లోనూ భోజనానికి వుపక్రమించే ముందు గోవిందనామస్మరణం చేస్తుంటాము. ఈ గోవిందనామస్మరణకు 'ఆరిజన్' ఏమిటి? జాతీయాలూ

(తరువాయి 8 వ పేజీలో)



నచ్చినవాడు తారసపడ్డప్పుడు సిగ్గుతోపాటు ఒళ్ళుకూడా వున్న ఆడది ఆ మాత్రం చుట్టిచుట్టి పైట కప్పుకోక తప్పదు. ఆ కాస్త అదుపైనా లేకపోతే ఆ ప్రణయం ఎంత దూరానికి సాగినా సాగవచ్చు! అమృతా ఫిలిమ్స్ బేనర్ మీద శ్రీ బాలయ్య నిర్మిస్తున్న రెండవ ఉత్తమ చిత్రం 'నేరము-శిక్ష'లో పి. ఆర్. వరలక్ష్మి ఉన్నత సౌష్టవాలెన్నో కనిపిస్తాయి ప్రేక్షకులకు!

ఎడిటర్స్ మెయిల్

వై. కె. మూర్తి, విజయవాడ.
ఆంధ్రాలో యింత ఉద్యమం జరుగుతుంటే మన హీరోలు కిమ్మనకుండా కూర్చోవడం సబబేనంటారా?

ఏం చెయ్యమంటారు వాళ్ళని? ప్రత్యేక రాష్ట్ర వాదుల్ని సమర్థించి స్టేట్‌మెంట్లు యిచ్చినా డబ్బిచ్చినా సమైక్యవాదులకు కోపం వస్తుంది. సమైక్య వాదుల్ని సమర్థిస్తే ప్రత్యేకరాష్ట్ర వాదులకుకోపం వస్తుంది. ఎవళ్ళకి కోపాలు వచ్చినా తెరలు చిరిగిపోతాయి. వ్యాపారం స్థంభించిపోతుంది. ఎవరు గెలుస్తారో కొంచెం వూపు తేలనివ్వండి. అప్పుడు ముందుకు రావడానికి మాకే అభ్యంతరమూ వుండదు!!

శ్రీ జగ్గయ్య మళ్ళీ పిక్చరు మొదలు పెడుతున్నారట. సెబాష్ పాపన్న నష్టం ఎంతంటారు?

ఆయనకు పావలాకూడా నష్టం లేదంటున్నారు!

మీకు పొంగల్ శుభాకాంక్ష లందిస్తున్నాను. మరి మీరు నాకు కూడా....?

అందిస్తున్నాను! ఎలాగూ ఎలక్ట్రిసిటీ వారి స్ట్రైయిక్ ధర్మమా అని దీపాలు లేవు గనుక రాత్రీ పగలూ తెలియకుండా 'అల్లరిచేస్తూ' దివ్యంగా గడిపెయ్యండి!

బంద్‌లవల్లా సమ్మెలవల్లా ఆంధ్రాలో సినిమాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. మీకు నా సానుభూతి. స్వీకరిస్తారా?

నా సినిమాలేవీ రిలీజ్ కాలేదు. కనుక మీ సానుభూతి అనవసరం. పోతే ఆ వంకని కొంతమంది ఏజంట్లు డబ్బులు పంపించడం లేదు. అందుకు కటకటలాడిపోతున్నాను. ఆ విధంగా మీ సానుభూతి స్వీకరించక తప్పదు!

బి. సుబ్బిరెడ్డి, ప్రొద్దుటూరు.
గత సంచికలో 'పరకాయప్రవేశం' లేదు. ముఖపత్రంమీద వుంది లోపల పరకాయ ప్రవేశం వున్నట్టుగా. ఏమయినట్టు ఆ శీర్షిక?

'కొడుకు కోడలు' ప్రకటన యిచ్చి ఆ శీర్షిక పుల్లయ్యాగారు తినేశారుపూర్తిగా!

ఆంధ్రప్రదేశ్‌ను విభజించారే అనుకోండి. అప్పుడు రాజధాని ఎక్కడ పెట్టుకుంటారు?

అందుకోసం మళ్ళీ మనమూ రాయలసీమవాళ్ళం కొట్టుకు ఛస్తామేమో అన్న భయం బాగావుంది నాకు. చేసేదేముంది? అలాగే జరిగితే ప్రత్యేక రాయలసీమ యిచ్చేసి విజయవాడలో పెట్టేసుకుందాం!



కొత్త వయస్సులో కలకల్లాడే పడుచు కుర్రాడు ముందున్నప్పుడే పాత పిల్లల వెనుక భాగాల్లో ప్రేక్షకులు బాగా పారవశ్యం చెందగలరన్న నమ్మకం కావచ్చు దర్శకులు శ్రీ బాబూరావుది. చంద్రకళలో కండలు కనబడవు అనే పాఠకులకు చాలంజీ యీ దృశ్యం! త్వరలో విడుదల కానున్న 'రామరాజ్యం'లో ఒక రసవద్ఘట్టం!

(7 వ పేజీ తరువాయి)

లోకో క్తులూఏవిధంగాబైలుదేరుతుంటాయి? అన్న అంశంపై ఆరుద్ర చేసిన రూపకల్పన ప్రేసల్లెలో ఈ మధ్య ఒక కొత్త నినాదం లేచిందట విన్నావా సుయోధనా!'' అని ధర్మరాజుచేత పలికించిన సంభాషణలు హృద్యంగా వుండటమే కాకుండా, స్క్రిప్టు రాయడంలో ఆరుద్ర ఎంత విశేషమైన ఆసక్తిని చూపారో తెలియబరుస్తాయి. శకునిగా, భీష్మునిగా ధూళిపాళ రంగారావు గార్లూ సుయోధనునిగా భీమునిగా ప్రభాకర్, మూర్తీప్రశంసనీయంగా నటించారు. నారదునిగా హరనాథ్ అందంగానే కనిపించారు కానీ ఎవరో తరుముకొస్తున్నట్లుగా తొందర తొందరగా డైలాగులు చెప్పవలసిన అవసరమేమొచ్చిందో మనకు తెలీదు! రాజేశ్వరరావుగారి సంగీతం వారి అభిమానులను సైతం నిరుత్సాహ పరచేదిగా వుంది. బాలభారతం విజయవంతం కాకపోతే యిక తెలుగులో చిత్రాలు నిర్మించడం విరమించుకుని ఏ బెంగాలీలోనో మళయాళంలోనో చిత్రనిర్మాణం ప్రారంభించమని నిర్మాత శ్రీ చెరుకూరి ప్రకాశరావు గారిని కోరుతున్నాను!

* * *

"కొత్తసంవత్సరం పాతకోర్కెల్ని రేపింది" అన్నాడు ఉమర్ ఖయాం!

ఈ ఏడాది సంక్రాంతికి కొత్త సంవత్సరంలో తారలకు నే నివ్వదలుచుకున్న కానుకలు:—

శ్రీమతి సావిత్రి—బుల్ - వర్కర్ (లావు తగ్గడానికి)

శ్రీమతి కె. ఆర్. విజయ — వ్రత రత్నాకరం (యిటీవల విజయ పౌరాణిక చిత్రాలలోనూ, దేవతా పాత్రలలోనూ ఎక్కువగా కనపడుతున్నారు.)

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు-పోణంగి శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రం.

[నాగేశ్వరరావుగారు steps వెయ్యడంలో విశేషమైన కృషి చేస్తున్నా రీ మధ్య]

హరనాథ్—V A T బాటిల్సు.

రాజుబాబు—గీతోపన్యాసాలు, రమణ మహర్షి ప్రసంగాలు.

[రాజుబాబు శబరిమలై దీక్షలో వున్నారని వార్త].

జోతిలక్ష్మి — వాత్సాయన కామ సూత్రాలు (తమిళ ఎడిషన్)

గీతాంజలి — The marraige manual

[దీని భావమేమి తిరుమలేశ? ...]

ప్రభాకర రెడ్డి—"కథకులకు పనికొచ్చే చిట్కాలు"

రమాప్రభ —హిందీ పెద్దబాలశిక్ష.

ఎస్. భావన్నారాయణ — పుడోవ్‌కిన్ Complate works సత్యజిత్‌రాయ్ చిత్రాల రీల్సు.

[భావన్నారాయణగా రీ మధ్య ఫార్ములా చిత్రాలు తియ్యడం మానేసి క్లాసిక్సు తీస్తున్నారని ఒక వార్త.]

సి. హెచ్. బద్రీప్రసాద్, ఇల్లెందు
ఆడదాని జీవితం అరిటాకులాటి దంటారు. మరి మగవాడి జీవితం?

మర్రాకులాటిది. ఒక ఆకు చిరిగితే మరో ఆకుతో కలిపి కుట్టుకోవచ్చు!

ఆడవాళ్ళకి ఉద్యోగాల్లేవు అన్నప్పుడే మగాళ్ళకి నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. అదే ఏకైకమార్గం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి. ఏమంటారు?

ఆడవాళ్ళకి ఉద్యోగాల్లేవంటే చేసే మగాళ్ళు కూడా అనేకమంది మానిపారేస్తారు ఉద్యోగాలు. ఆడవాళ్ళు లేకుండా ఆఫీసులు నడవ్వు. మగాళ్ళకి హుషారుండదు! బస్‌స్టాపుల్లో కళ నిక్కచ్చిగా చచ్చిపోతుంది! అది ఏ వూరికీ మంచిదికాదు!

నేటి యువతరానికి మీ సలహా ఏమిటి?

కష్టపడి పనిచెయ్యమని. బాగా తినమని. మర్నాటికీ మూడోనాటికీ నొప్పులు తెలిసేంత గట్టిగా ఆడుకోమని!

పెద్ద హీరోల ధాటికి తట్టుకోలేక చలం తన దేవుడమ్మ రిలీజ్ ఆపుచేసుకున్నాడు. అలాగే కృష్ణకి కూడా చెపితే బాగుంటుంది. ఏమంటారు?

చలం పెద్ద హీరోల ధాటికి తట్టుకోలేక మానుకోలేదు. రాకరాక లండన్ రమ్మన్న ఆఫర్ వచ్చింది. ఇంగ్లీషు ప్రాకులు 'యిది యిదిగా' చూసి వద్దామన్న సరదాతో రిలీజ్ మానుకున్నాడు. కృష్ణకు మనం చెప్పేపాటి వాళ్ళం కాము. అతడి నమ్మకం అతడి కుంది. నిజం కూడా అంతేకావచ్చు!

యం. కె. హెచ్. కె, ఇల్లెందు.
శృంగార పత్రికలు యింకా ఎంతకాలం వుంటాయి?

మీలో ఆ కళ చచ్చిపోనంతవరకూ! కోరికలు శుష్కించి ముడుచుకుపోనంతవరకూ!

ఒక యువతిని ప్రేమిస్తున్నాను. ఆమె ప్రేమను పొందాలంటే నా కుండవలసిన అర్హత లేమిటి?

మీకు ఏ అర్హతలూ అక్కర్లేదు. మీ వైపునుంచి మీరు చెయ్యవలసిం దేదో చేశారుగా (ప్రేమించడం)! ఇంక వుండవలసిన అర్హతల్లా ఆ వైపునే. ఆమెకు కూడా 'అది' పుడితే ప్రేమ పాకంలో పడకపోదు!


ప్రేమ అనేదానికి జన్మస్థాన మెక్కడ?

ఏదో కావాలన్న కోరిక పుట్టినప్పుడు ఎక్కడైతే ఆడదానికి బాగా చమట పడుతుందో అక్కడ!

(తరువాయి 13 వ పేజీలో)

ఎడిటోరియల్

జై ఆంధ్ర




అధికారం చెయ్యి దాటి పోకుండా వుంచుకుందుకు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయిపోయాయి. మరో పదిహేను రోజులు టైమ్ యిస్తే ఏదో ఊడ బొడుస్తానని ఆయన ఢిల్లీ పెద్దలకు చెప్పిన ఆర్గ్యుమెంటులో ఆవగింజంతైనా పస కనిపించలేదు. వెంటనే హైద్రాబాద్ పోయి గవర్నరుకు రాజీనామా సమర్పించు అన్నారు. ఆంధ్రలో కల్లోలానికి కేవలం బాధ్యత నీదే అన్నారు. నువ్వు తప్పుకుంటే తప్ప సమస్యలు విడివడవు అన్నారు. ఇప్పుడు శ్రీమతి యిందిరాగాంధీ పెద్దమనిషి! నరసింహారావు అసమర్థుడు! యివీ రాజకీయాలంటే!! ఇటూ అటూ మధ్య చివరికి బలిపశువు అయిందెవరో ఎందువల్లో శ్రీ నరసింహా యిప్పటికైనా గుర్తించుకుంటే బ్రతికున్నంత కాలమూ ఏనాడూ యిటువంటి పొరపాటు పనులకూ పొరబాటు చర్యలకూ పాల్పడడు!

అన్నిటికంటె జాలి పడవలసిన విషాద గాథ పాపం కొత్తగా ప్రమాణ స్వీకారాలు చేసిన మంత్రులది. పదవులే వీళ్ళకు ముఖ్యం. ప్రజాభిప్రాయాన్ని అణుమాత్రంగా ధిక్కరించి ప్రజల్ని కాల్పించి చంపించి పదవుల్లోకి వెళ్ళారు వీరు. పదవుల్లోకి వెళ్ళిన తర్వాత ప్రజల భరతం పడదాం అనుకుని వుంటారు. మూణ్ణాళ్ళ ముచ్చటకు మురిసావు తనిసావు ముందు గతి కానవే చిలకా అన్నట్టు అయింది యిప్పుడు వీళ్ళపని. కేవలం త్రిశంకు స్వర్గం. అటు హైద్రాబాద్‌లో మంత్రులుగా వెలిగే యోగం వారం తిరక్కుండానే పోయింది. ఇటు ఒట్టి మనుషులుగా తిరిగి వచ్చి ప్రజల మధ్య ఎలా నిలబడతారో నిలబడగలరో దురూహ్యం!

ఏది ఏమైనా ఢిల్లీ పెద్దలు చిట్టచివరకు వచ్చింది చాలా మంచి నిర్ణయానికే. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలోకి ఆంధ్ర దేశం వెళ్ళడం ఒక విధంగా సంతోషించదగిన పరిణామం. చిక్కు సమస్యల్ని రోజు కొకటిగా సృష్టిస్తూ కల్లోలానికి కారకులౌతున్న దుష్ట శక్తులు పదవీచ్యుతులు కావడమే ఆ సంతోషించదగిన పరిణామం. రాష్ట్రపతి పాలనతో దేశంలో శాంతి నెలకొంటుందన్నదీ, ప్రజలు ప్రత్యేకాంధ్ర వాంఛను ఒదులుకుంటారన్నదీ అబద్ధం. ఢిల్లీ పెద్దలు యింకా గాలి మేడల్లోనే వున్నారనిపిస్తుంది రాష్ట్రపతి పాలనతో వారు పెంచుకుంటున్న ఆశలు చూస్తే. ఆంధ్ర ప్రజలు గాని తెలంగాణా వారు గాని కోరుకుంటున్నదీ తుపాకీగుళ్ళకు బలి అవుతున్నదీ ప్రత్యేకాంధ్ర కోసం తప్పితే రాష్ట్రపతి పాలన కోసం కాదు. రాష్ట్రపతి పాలనతో ప్రస్తుతానికి సస్పెండ్ అయింది శాసన సభే తప్పితే ప్రజాభీష్టం కాదు. ప్రజల పోరాటం సాగుతూనే వుంటుంది. ఆగదు. దూదికి నిప్పంటుకుంటే ఆర్పవచ్చునేమో గాని మహా సముద్రంలో చెలరేగిన బడబాగ్ని దుర్నివార్యం. ఇది కేంద్రం గుర్తించి సముచిత నిర్ణయానికి వస్తే సరే సరి — లేకపోతే గుర్తించేలా చేసి ప్రత్యేకాంధ్రను సాధించుకోగల శక్తి ఆంధ్రులకు వుంది. ప్రత్యేకాంధ్ర రావడం ఖాయం. కలిపి వుంచుతామనీ వుంచగలమనీ యిప్పటికీ ఢిల్లీ పెద్దలూ ప్రధానమంత్రీ అనుకుంటే అది కేవలం అడియాశ! ఆత్మ వంచన!

ప్రత్యేకాంధ్రకోసం ఆంధ్రులు సాగిస్తున్న న్యాయమైన పోరాటానికి వ్యతిరేకంగా కేవలం పదవుల కోసం పరుగులు పెట్టి హేయాతి హేయంగా ప్రవర్తించిన పెద్దమనుషుల్ని ఆంధ్ర జాతి కలకాలం తమ గుండెల్లో వుంచుకోగలదు.

—ఎడిటర్.



కాగడా ముద్రాపకులూ ప్రముఖ నవలాకారులూ శ్రీ ధనికొండ హనుమంతరావు ప్రథమ కుమార్తె చి॥ సౌ॥ కమలను గూడూరు వాస్తవ్యులు శ్రీ ఎల్ శంకర్రావుకు యిచ్చి యిటీవల వైభవోపేతంగా జరిపిన వివాహ సందర్భంగా వివాహానికి విచ్చేసిన విజయా చక్రపాణి గారితో తీసిన ఫోటో. వధూవరులకు కాగడా హృదయపూర్వక శుభాకాంక్షలు!

బొడ్డుకిందకి చీర కట్టి ఆడది గౌరవ భావం కల్గించకపోయినా కోరి కట్టుకుంది కాబట్టి ఆత్మ సంతృప్తి పొందగలదు. ఆ మాత్రానికే వెంటాడితే శృంగభంగం జరగొచ్చు!

వాడకాన్ని బట్టి కొన్నిటికి నునుపు వస్తుంది. అరుగుదలలేక కొన్నింటికి మెరుపు అలాగే వుంటుంది కొత్త సబ్బు బిళ్ళలా! అనుభవం పొందిననాడు ఆరాటం వుండదు. అది అనుభవ శూన్యమయిన ఆవేశం. అయితే అంతా తెలిస్తే థ్రిల్ ఏది? అప్పుడు వెరైటీ థ్రిల్‌కు కారణం అవుతుంది; అవును! అదే యౌవ్వన ఝరి!

ప్రేమ్‌చంద్ బి. ఎ.

సావిత్రి సినిమా : బంగారుబాబు క



కాంచన అమ్ముతానంటున్నదేమిటో మనకు తెలియదు. తట్టలోవున్న కాయలేమిటో చెప్పలేం. తట్టలో సరుకు చూడకుండానే బేరమాడాలనిపించేట్టు కనిపిస్తోందామెలో. 'పెద్దకొడుకు' చిత్రం చూసి వ్యాపారం నేర్చుకోవచ్చు మనవాళ్ళు!



ఆ సందులోంచి కనిపించేదేమిటో అనవసరం. యింకో పదేళ్ళు పరిశ్రమలో నలిగితే తప్ప ఏ కొత్త పిల్లకీ ప్రమాదం ఏర్పడదు! 'నిజరూపాలు'లో చూడచ్చు యిలాంటి వెరైటీ ఘట్టాలు! శ్రీ రాజుబాబూ తొడలు విప్పిన జయకుమారి!

జనవరి 17 తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీమతి సావిత్రి ఒక పత్రికలవారి సమావేశం ఏర్పాటుచేసింది. 6 గంటలకు అనేకమంది పాత్రికేయులు తెలుగు తమిళ కన్నడ యింగ్లీషు భాషలకు చెందినవారు వచ్చారు. వచ్చిన పత్రికల వారందరూ ఎదురు చూడగా ఎదురుచూడగా ఆవిడ దాదాపు 7 గంటలకు క్రిందకు వచ్చింది. కాఫీ ఫలహారాలు సప్లయ్ జరిగాక పత్రికల వారికి న్యూస్‌బులిటిన్స్ కూడా సప్లయ్ చెయ్యబడ్డాయి. ఆవిడకు "అస్వస్థత"గా వున్నందున ఆవిడ తరఫున దర్శకులు శ్రీ బి. వి. ప్రసాద్ చిన్న ప్రసంగం చేశారు. శ్రీమతి సావిత్రి తెలుగు తమిళాల్లో ఒక చిత్రం ప్రారంభించబోతున్నారనీ, తెలుగు తమిళ భాషల్లో ప్రారంభమౌతున్న ఆ చిత్రానికి దర్శకత్వ బాధ్యతను తనకు అప్పగించారనీ వివరించారు ఆయన. ఆ తర్వాత ఆ చిత్రానికి తమిళంలో రచన సాగిస్తున్న ఎ. పి. నాగరాజన్‌గారి అసోసియేట్ మాట్లాడుతూ ఆ చిత్రంలో (రెండు భాషల్లోనూ) సావిత్రి కుమారుడు 'బాల హీరో'గా నటించబోతున్నాడని చెప్పిచిరంజీవిని పత్రికల వారికి పరిచయం చేశారు. సమావేశానికి వచ్చిన పత్రికలవారికి పత్రికలవారే 'ఓట్ ఆఫ్ థాంక్స్' చెప్పుకుంటూ శ్రీమతి సావిత్రి ప్రయత్నాన్ని ఆశీర్వదించడం గమనించదగిన విశేషం! శ్రీమతి సావిత్రి ప్రారంభిస్తున్న చిత్రంలో సావిత్రి విజయనిర్మల కృష్ణంరాజు ప్రభాకరరెడ్డి నాగేష్ రేలంగి రాజనాల ఛాయాదేవి వగైరా నటిస్తారు. తెలుగులో సంభాషణల కర్త శ్రీ మోదుకూరి జాన్సన్. సంగీతం కోదండపాణి. ఛాయ సుఖదేవ్. నిర్మాతలు శ్రీమతి సావిత్రి టి. వెంకట్రత్నం పి. సుబ్రహ్మణ్యం.

ఈ చిత్రంలో శ్రీమతి సావిత్రి ఒక లాయరుపాత్ర ధరిస్తుందనీ, మంచిమనసులు తర్వాత మరోసారి లాయరుగా ఆవిడ మేఘ ఘర్జనలు మరోసారి యిందులో వినగలమనీ అంటున్నారు!

* * *

ఈ సంవత్సరం సంక్రాంతికి విడుదలైన చిత్రాల పోకడ సంతృప్తికరంగా లేదు. ఎంతో కొంత బాగున్నాయనుకున్న ఇల్లు యిల్లాలు వూరికి ఉపకారివంటి చిత్రాలు కూడా దేశంలో వున్న కల్లోలం కారణంగా కలక్షన్స్‌లో వెనకబడ్డాయి. కొడుకుకోడలు చిత్రానికి విడుదలైన పదిరోజులకే పెద్ద దెబ్బ ఏర్పడింది ఎలక్ట్రిసిటీవారి సమ్మె వల్ల. ఆ తర్వాత పుంజుకుందామన్నా పుంజుకోలేని స్థితి ఏర్పడుతుంది సహజంగా కొత్త చిత్రాలు వచ్చిపడడంవల్ల. డబ్బుకు లోకం దాసోహం మీద ఏవరేజ్ టాక్ వచ్చింది. మంచివాళ్ళకు మంచివాడు కృష్ణకు కనువిప్పు కలిగిస్తుంది. ఇంక ఛస్తే క్రైయిమ్ చిత్రాలు చూడం అన్న ప్రజల శపథం యీచిత్రంతో ఫైనల్‌గా నెరవేర్చుకున్నారు. ఇది క్రైయిమ్ కాదు సెంటిమెంటుకీ మానవతకూ చెందిన కథనంఅని కృష్ణ ఎంత మొత్తుకున్నా ప్రజలు నమ్మలేదు. 'అబద్ధాలతో వ్యాపారం చేసుకోగల రోజులు చెల్లిపోయాయి. కృష్ణ యింక ప్రకటనల్లో జాగ్రత్తపడాలి" అని హెచ్చరిస్తున్నారు ప్రేక్షకులు. ఇంక కృష్ణ పండంటి కాపురాలు మరికొన్ని తీసుకుందుకూ అలాటి పాత్రలే వేసుకుందుకూ నిర్ణయం తీసుకోవాలి. దేవుడు చేసిన మనుషులలో శ్రీ రామారావుని హీరోగా వేసుకోవడం యీ పరిస్థితుల్లో కొంతదూరదృష్టే అనక తప్పదు!

* * *

జగపతీవారి 'బంగారుబాబు' మళ్ళీ ఒక పెద్ద వూపు వూపేస్తుందని నాగేశ్వర్రావు అభిమానులూ ఆ సంస్థ అభిమానులూ పెద్దగా ఆశలు పెంచుకున్నారు. నిజానికి బంగారుబాబు చిత్రీకరణ వైభవం వర్ణనాతీతం. అతి సొగసుగా ముద్దుముద్దుగా నన్ను నిజం చెప్పకపోవడం, చివరికి 'మామయ్య' కారణంగా నిజం బైటపడి "ఎందుకు అబద్ధమాడేవు?" అన్న యీసడింపుతో నాయకుడు ఆమెనుంచి దూరం కావడం, ఫైనల్‌గా 'మామయ్య' కుట్ర కారణంగా ఆమె ప్రాణాలకు ఏర్పడ్డ 'హెలికాప్టర్' ముప్పునుంచి అత డామెను కాపాడి ఆమె నిశ్చల ప్రేమను అర్థంచేసుకుని పెళ్ళాడడం యిందులోని ప్రధానగాథ. నాయకుడికి ఒక గుడ్డిచెల్లెలూ ఆమెకు కళ్ళు రప్పించడానికి అతడి పాట్లూ సెంటిమెంటూ అసలు కథకు అంటిపెట్టుకుని నడిచే మరో చిన్న కథ. రాజుబాబూ అతడి ప్రక్క మరో హాస్యనటీ చివరికి వీళ్ళుకూడా దండలు తెచ్చుకుని చెరొకటీ వేసుకోవడం అంతా మామూలు బాక్సాఫీసు ఫార్ములాయే. ఇలాటి రొటీన్ సబ్జక్టును రాజేంద్రప్రసాద్ ఎన్నుకుంటారని ప్రేక్షకులూ అస్మదాదులూ కూడా అనుకోలేదు. నాగేశ్వర్రావు సైఫూ

కళాకారుల... మీదగాని ... ఎప్పుడూ ... చిత్రాల్ని ... సరంగాని, ... నటుల్ని త... గాని పత్రిక... చిత్రాల్లో క... నటించారు. ... కూడా. ... ఆయన క... లేని కథల... ప్పుడు మా... తుంది. ... స్పోర్టివ్‌గా ... రావడానికి ... తుంది. మ... రాదనుకో... సినిమాలు ...



పైట వూడిపడరాని వాడి చేతుల్లో పడ్డ తర్వాత పెనుగులాడి ప్రయోజనంలేదు. సుతి మె త్త...
పడ్డ తర్వాతకూడా సరే వద్దంటోంది పోదాం అనుకునే మగవాడు సహజంగా సృష్టిలో వుం...
ఎత్తులకున్న మత్తురాదు. 'పంజరంలో పసిపాప'లో! ముచ్చటగా చూడదగ్గ అతి ...

ముఖచిత్రాలు: ఉదయభానువారి వెరైటీ సాంఘికం 'నిజరూపాలు'లో సె...

శృంగార సన్నివేశాలు తియ్యడంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు శ్రీ రాజేంద్రప్రసాద్. వచ్చిన చిక్కల్లా కథలో చిక్కదనంలేదు. సెంటిమెంటూ కరుణరసం కూడా తక్కువే. కేవలం 'బంగారు పిచుక' మాదిరి ఎంటర్టయిన్ సబ్జక్టు. యింత చిన్న కథతో ఎంత కుస్తీ పట్టారో ఆ కుస్తీయే కనుపిస్తుంది గాని చివరకు మనస్సుల్లో మిగిలేది ఏదీ వుండదు. ఒక ప్రఖ్యాత సినిమాతారతనను పెళ్ళాడదా మనుకున్న ఒక స్వార్థపరుడైన 'మామయ్య' నుంచి తప్పించుకుని పారిపోయి ఒక సామాన్య రైల్వే ఉద్యోగి ఆశ్రయంలోకి చేరి అతణ్ణి ప్రేమించడం, అతడికి తాను ధనాఢ్యురాలినైన సినిమాతార వాణిశ్రీ చిలిపి శృంగారాలూ సర్వసాధారణంగానే వున్నా చాలా ముచ్చటగా వున్నా యనడం నిర్వివాదాంశం.

"శ్రీరామచంద్రనారాయణా ఎన్నికష్టాలు తెచ్చావు నారాయణ" అన్న రొమేన్స్ సాంగు ఎంత విన సొంపుగా వుందో, మనసులోంచి చెరిగిపోకుండా చిత్రీకరణ కూడా అంత అందంగా వుంది. ఇది హైలైట్ మొత్తం చిత్రానికి. తక్కిన పాటలు శ్రీ రాజేంద్రప్రసాద్ నుంచి రాదగినవి కావు!

* *

కాగడాలో 'బడిపంతులు' సమీక్ష చదివి చాలా ఆనందించారట శ్రీ రామారావు గారు. ఆంధ్రపత్రిక శ్రీనివాస్ చెప్పాడు.

గుండాలు ... కారణం ... పెంచుకుని ... టూరిపిల్ల ... నిర్మించిన ... రావు పై... ణలూ ర... తిన్నారు. ... తిన్న ప్రత... చిత్రాలు క... మంచి చి... కూడా పై... కూడా మ... కాగడాకు ... మీదా ఏనా...

...బాబు కథ : పార్ట్నర్స్ వేర్పాటు

...నంఅని / ...నమ్మ / ...సోగల / ...యింక / ...హెప్ప / ...కృష్ణ / ...తీసు / ...ండుకు / ...దేసిన / ...హీరోగా / ...తదూర / ...ఒక / ...రావు / ...నలూ / ...నిజానికి / ...వర్ణనా / ...ముద్దుగా

నన్న నిజం చెప్పకపోవడం, చివరికి 'మామయ్య' కారణంగా నిజం బైటపడి "ఎందుకు అబద్దమాడేవు?" అన్న యీన దింపుతో నాయకుడు ఆమెనుంచి దూరం కావడం, ఫైనల్‌గా 'మామయ్య' కుట్ర కారణంగా ఆమె ప్రాణాలు పిర్రద్ద 'హెలికాప్టర్' ముప్పునుంచి అతడామెను కాపాడి ఆమె నిర్మల ప్రేమను అర్థంచేసుకుని పెళ్ళాడటం యిందులోని ప్రధానగాధ. నాయకుడికి ఒక గుడ్డిచెల్లెలూ ఆమెకు కళ్ళు రప్పించడానికి అతడి పాట్లూ సెంటిమెంటూ అసలు కథకు అంటిపెట్టుకుని నడిచే మరో చిన్న కథ. రాజబాబు అతడి ప్రక్క మరో హాస్యనటీ చివరికి వీళ్ళకూడా దండలు తెచ్చుకుని చెరొకటి వేసుకోవడం అంతా మామూలు బాక్సాఫీసు ఫార్ములాయే. ఇలాటి రొటీన్ సబ్జక్టును రాజేంద్రప్రసాద్ ఎన్నుకుంటారని ప్రేక్షకులు అన్నదాదులూ కూడా అనుకోలేదు. నాగేశ్వరరావు పైప్పా కళాకారులమీదగాని విడుదలయే చిత్రాల మీదగాని నిర్మాతలమీదగాని పత్రికలవారికి ఎప్పుడూ కార్పణ్య ముండదు బాగున్న చిత్రాల్ని బాగుండలేదు అనవలసిన అవసరంగాని, బ్రహ్మాండంగా నటించిన నటీనటుల్ని తగ్గించి కుదించవలసిన పరిస్థితిగాని పత్రికల కుండదు. ఎ. వి. ఎం. వారి చిత్రాల్లో కూడా రామారావు అపూర్వంగా నటించారు. అదే వ్రాసింది కాగడా ఆనాడు కూడా. ఆయనకు పనికిరాని పాత్రల్లో ఆయన కనుపించినప్పుడూ, అర్థం పర్థం లేని కథలతో సినిమాలు తయారౌతున్నప్పుడు మాత్రమే ఎవరికైనా బాధ కలుగుతుంది. అలాంటి విమర్శల్ని ఆర్టిస్టులు స్పోర్టివ్‌గా తీసుకున్ననాడే మంచి సినిమాలు రావడానికి మరింత అవకాశం ఏర్పడుతుంది. మంచి సినిమాలు తీస్తే డబ్బు రాదనుకోవడం మూర్ఖత్వం. అనేక మంచి సినిమాలు డబ్బు చేసుకున్నాయి. సుడి మంచి చూస్తే ఆనందంతో కలం పరుగులు పెడుతుంది. చెడు చూసినా అదే ధోరణిలో బాధ పడుతుంది. అంతే!

* *

శ్రీమతి ఇందిరాగాంధీ చలవవల్ల ఒరిస్సాలో నందినీ సత్పతి ముఖ్యమంత్రి పదవిని నిలబెట్టుకో గలిగింది. ఇందిర సాహచర్యంలో ఒక రాష్ట్రానికి మరో ఆడది ముఖ్యమంత్రి కాగలిగింది.ఇందిర చెప్పింది వేదంగా తీసుకుంటే నేడు కాకపోతే రేపైనా మనకు ఆంధ్ర ముఖ్యమంత్రిత్వం ఛాన్సు రాదా అన్న ఆశలు పెంచుకుని వుంటుంది శ్రీమతి లక్ష్మీకాంతమ్మ.ఆవిడకు పెద్ద కాంపిటీషనుగా తయారవాలనుకుంది శ్రీమతీ భవనం జయప్రద. మగవాళ్ళు ప్రజాభీష్టానికి ఎదురు నిలబడి స్వార్థపరులైనా అది ఒక అందం అనవచ్చు. కాని ఆడవాళ్లు కూడా కనీసపు సెంటిమెంటు కూడా లేకుండా ఎంతకు బరి తెగించారా అనిపించింది యిటీవలి ఆంధ్రా యాజిటేషన్‌లో ఆ యిద్దరు స్త్రీలూ ప్రదర్శించిన వైఖరి చూస్తే! భవనం కట్టుకున్న గాలి భవనాలు కూలిపోయాయి. లక్ష్మీకాంతమ్మ యింట్లోనే యిక ముందు కూడా మాజీ ముఖ్యమంత్రి మంతనాలూ ముచ్చట్లూ సాగుతాయని ఆశిద్దాం! కలిసివుంటామన్న వాళ్ళని మనం వేరు చెయ్యలేం. విడిపోతామన్న వాళ్ళని వాళ్ళు కారుగదా దేవుడు కూడా కలిపివుంచలేడన్నది వాళ్ళు గ్రహించాలి. మొత్తంమీద యిప్పట్లో ఆంధ్రదేశానికి ఒక అడది ముఖ్యమంత్రి కాగలిగిన అదృష్టం లేదన్నది తేలిపోయింది గనుక యిప్పటికైనా అలాటి ఆడవాళ్ళు కొంచెం అదుపాజ్ఞల్లో తమను తాము వుంచుకోవడం అవసరం. ఆంధ్రదేశం రావడానికి భయపడి హైద్రాబాద్‌లోనే తిష్ట వేసుకుని కూర్చున్న ఒక మంత్రిగారి అబ్బాయికి క్షురకర్మ జరిపించి పదకొండు రోజులూ పట్టుకుపోయి యధావిధిగా తండ్రిగారికి కర్మకాండలు జరిపించిన ఆంధ్ర ప్రజలు, అరాజకాలకు పాల్పడే ఆడవాళ్ళని ఆడవాళ్ళుగా భావించి యికముందు క్షమించలేరు. కె. ఎస్. ఆర్. దాసువంటి సినిమా దర్శకుల మెదడుకు మరింత మేత పెట్టక యిప్పటికైనా ఈ భవనాలూ కాంతమ్మలూ ఆడవాళ్ళ మన్న సంగతి గుర్తుకు తెచ్చుకుంటారని ఆశిద్దాం!

* *

విడిపోవడమా కలిసివుండడమా అన్న సమస్య ఒక్క ఆంధ్రదేశంలోనే లేదు. మద్రాసు సినిమా వాతావరణంలో కూడా ప్రవేశించింది ఆ గాలి. ప్రభాకరరెడ్డీ కృష్ణా విడిపోయినట్టుగానే అనేకమంది చెప్పుకుంటున్నారు. మిగిలింది భావనారాయణా కృష్ణల సంగతి. వీరు యింకా విడిపోలేదు. కలిసి వుంటారనే ఆశిద్దాం. కలిసి వుండబోము మేము కూడా విడిపోతాం అంటే మనం అభ్యంతరం చెప్పకూడదు. ఎవరి బాధలు వాళ్ళకుంటాయి. విడిపోతూ వుంటారు. రాగా పోగా యీ సినిమా పరిశ్రమ చిత్ర

(తరువాయి 12 వ పేజీలో)



...తుల్లో పద్ద తర్వాత పెనుగులాడి ప్రయోజనంలేదు. సుతిమెత్తని సొగసులు స్పష్టంగా కళ్ళలో ...వంతోంది పోదాం అనుకునే మగవారు సహజంగా సృష్టిలో వుండరు. పది బాటిల్స్ కొట్టినా ఆ ...రదా. 'పంజరంలో పసిపాప'లో! ముద్దుగా చూడదగ్గ అతి చక్కని రేప్ ఘట్టం!

...భానువారి వెరైటీ సాంఘికం 'నిజరూపాలు'లో సెక్సుతార జయకుమారి

...వాణిశ్రీ చిలిపి శృంగారాలూ సర్వసాధారణంగానే వున్నా చాలా ముద్దుగా వున్నాయనడం నిర్వివాదాంశం.

"శ్రీరామచంద్రనారాయణా ఎన్నికష్టాలు తెచ్చావు నారాయణ" అన్న రొమాన్స్ సాంగు ఎంతో విన సొంపుగా వుంది, మనసులోంచి చెరిగిపోకుండా చిత్రీకరణ కూడా అంత అందంగా వుంది. ఇది హైలైట్ మొత్తం చిత్రానికి. చక్కని పాటలు శ్రీ రాజేంద్రప్రసాద్ నుంచి రాదగినవి కావు!


* *

కాగడాలో 'బడిపంతులు' సమీక్ష చదివి చాలా ఆనందించారట శ్రీ రామారావు గారు. ఆంధ్రపత్రిక శ్రీనివాస్ చెప్పారు.

గుండాలు చేసుకోలేదంటే అందుకు కారణం ఆ నిర్మాతలు విపరీతంగా ఖర్చులు పెంచుకుని నిర్మించడమే. రాజా పేద వల్లెటూరిపిల్ల భీష్మ వగైరా ఉత్తమ చిత్రాల నిర్మించినంతవరకూ శ్రీ బి. ఎ. సుబ్బారావు పైఅంతస్థులోనే వున్నారు. మైరావణలూ రత్నప్రభలూ తియ్యడంలోనే దెబ్బతిన్నారు. ఈ విధంగా ఆలోచిస్తే దెబ్బతిన్న ప్రతి నిర్మాతా ప్రతి ఆర్టిస్టూ చెత్త చిత్రాల కారణంగానే తిన్నారు.ఒక్కొక్క మంచి చిత్రం, పతనమైపోయే ఆర్టిస్టుల్ని కూడా పైకెత్తి కాపాడుతుందన్న సత్యం ఈనాడు మనం మన కళ్ళతో చూస్తున్నదే. కాగడాకు ఏ నటిమీదా నటుడిమీదా నిర్మాత మీదా ఏనాడూ ఏ వ్యక్తాగ్రహమూ వుండదు.



పొగరుగా కనపించే ఆడ పిల్లల్లోనే తరచుగా శృంగార కళలు ఎక్కువుంటాయి. వాళ్ళకి తెలియకుండానే వాళ్ళు అప్పుడప్పుడు లంగా మోకాళ్ళమీదికి లాక్కుంటూ వుంటారు. అది చూసినప్పుడే కొందరు పొగరుబోతులకు తెగింపు స్ఫూర్తి అవుతుంది. 'తాతమనవడు'లో!



అప్పుడప్పుడు కొన్ని హోటల్సులో యిలాటిసందర్భాలే తటస్థపడతాయి. ఒకామె కాకలు తీరిన వెడల్పులతో కులుకుతూ కనిపిస్తుంది. మరొకామె కొత్తగా మత్తుగా ఏదో కావాలన్నట్టూ ఏమీ ఎరగనట్టూ నటిస్తుంది. సెలక్షన్‌లోనే వస్తుంది చిక్కు! 'పెద్ద కొడుకు'లో!

"తారా తోరణం"

వసివాడని యవ్వనం జంకని బింకం
కథలుచెప్పే కాటుకకళ్ళు పల్చని చెక్కిళ్ళు
గాగరాలో దాచుకొన్న చిక్కని వెచ్చదనం
ఉన్న చిన్నది లీలారాణి ఎవరి హృదికి రాణి?

* * *

పాడమంటే పాడుతానన్న ఏయమ్‌రాజా
గళమెత్తి పాడిన గీతికలు వసివాడని రోజాలు
జిక్కి గళంలోనే వున్నాయి శతకోటి కోయిలలు
అందుకే కాబోలు వెగటయారు మనకువారు.

* * *

వస్తున్నా రెందరొ కొత్తతారలు
కురిపిస్తున్నా రెన్నో హొయలు
పడతికి పరువమే గొప్ప అందం
అది ఉడిగాక తనువుకాదా స్మశానం.

* * *

కొత్తగా చీర సింగారించుకున్న అమ్మాయి
అద్దంలో చూసుకుంటే వినిపిస్తుంది వలపుసన్నాయి
వోణీ వదిలేసి చీరకట్టె వయ సెలాటిది
రోజారమణి బుగ్గలు చూస్తే తెలుస్తుందది!

* * *


ప్రేక్షకుల సహనానికి 'అగ్ని పరీక్ష'లవుతున్నాయి కొన్ని సినిమాలు
ఆ బాపతు నిర్మాతలకు మిగిలేవి కంగుతినని డబ్బాలు
తిరనాల కెళ్లినంత సంబరంగ సినిమా తీద్దామని మద్రాసు వెళ్ళే జనం
'సినిమా' మరీ ఫక్తు రొయ్యల వ్యాపారంకాదని గ్రహిస్తే బతుకుతాం మనం.

* * *

చెవులదాకా కళ్ళు విల్లులా వంగే వొళ్ళు
ఉంటే చాలవు చూడటానికి రెండు కళ్ళు
అసలు సరుకన్నది వుంటే ఈనాడు చాలు
దానికి తెలివి జతచేసి సంపాదిస్తారు వేనకువేలు.

* * *

ఏనాటి హెలెన్! వయసు పెరిగిన కొలదీ సొగసు హెచ్చింది
ఆ నీలికనులలో గుండెను అల్లరి పెట్టు మంత్రాలయ మున్నది.
ఆ చిన్ని మోములో వెయ్యి చందమామల వెలుగున్నది
తళుకులీను ఆ మేనులోన ఆరని మధుకీల దాగున్నది.



రాజసులోచనకు చెమట్లు ఎందుకు పట్టాయో ఆ వాలకాన్నిబట్టీ అలంకరణలో చూపించిన తాపత్రయాన్ని బట్టీ సులువుగా అర్ధం చేసుకోవచ్చు మనం. ఇది అలసటవల్ల ఏర్పడిన చెమట మాత్రం కాదని చెక్కుచెదరని పువ్వులు స్పష్టంగా చెబుతున్నాయి. నిరీక్షణలో అనుభవాలు పండిన ఆడదానిక్కూడా చెమట్లు పడతాయని ఒక కొత్త రకం కామ సూత్రం శ్రీ పద్మనాభం తీసిన 'ఆజన్మబ్రహ్మచారి'లో తెలుసుకోవచ్చు మనం!

'పండంటి కాపురం'లో పదహారేళ్ల పిల్లాయె!
'బంగారు పిచ్చుక' నాటి నేవళం ఓనాటి నీరజలోన గోచరమాయె
ఏ మెరుగని బేలచూపులు చూసే ఆ కళ్ళే కృష్ణకు బంధాలు
ఎవరేమనుకున్న నేమి? ఒకటయి వాచాలుర నోరునొక్కిరి!

* * *

అరవై పైసలకే అరు సెక్సు కథలు
నలభై పైసలకే తారామణి తొడలు
అవే పతన యేగ్యాలు కళాఖండాలు
కాదన్న వాడివి రాతియుగపు భావాలు.

* * *

'సూర్యకళ' వున్న సినిమాలే తక్కువ
ఉన్న కొన్నిలో బాగా అడినవి మరీ తక్కువ
నీతి - నిజాయితీ' ఆవిడకేం ఒరగపెట్టింది
టేలెంటు కాదు పరిశ్రమకు కావల్సింది?

* * *

అల్ల నేరేడు పండు సూరి బహుపసందు
పాలకొల్లు పాపపొందు బల్ విందు
నాపసాని పాప రసికులకు తుంగచాప
విటుల వెర్రికుదుర్చు ఘనవైద్యుడు ఎవడీ అవనిలోన?

* * *

అంబడిపూడి కథలు - తారామణి తొడలు
అవే పతనయోగ్యాలు, గొప్ప కళాఖండాలు
కథలు చదివి చదివి వేడెక్కిపోయారు
తొడలు చూసిచూసి తడుపుకున్నారు.

—చందు

(6 వ పేజీ తరువాయి)

జర్నలిస్టును వదిలించుకునియింట్లోకి పోయి మూడు పెగ్గులు తాగి నిట్టూర్పులు విడుస్తాడు. జర్నలిస్టుకి సినిమా కలక్షన్ గురించి ఓనమాలు తెలియదని నిర్మాతకు ఒక పెద్ద అభిప్రాయం యీ పరిశ్రమలో. కనుక యీ "గొప్ప చిత్రాల" నిర్మాతల ఆనందానికి మనం అంతరాయం కలిగించడం మహా పాపం!

* *

శ్రీ చెంచురామయ్య శ్రీ భుజంగరావు అనే స్నేహితుడి తోడ్పాటుతో ప్రారంభించిన చారిత్ర్యక చిత్రం 'మల్లమ్మకథ'ను పూర్తిచేశారు. చెంచురామయ్యను ప్రొడక్షన్ మేనేజరుగా పరిశ్రమకు తెలుసు. కాని కొంతమంది ప్రముఖ తారల యీనాటి తారాత్వానికి నిర్మాతలకంటెచెంచురామయ్యే ప్రధాన కారకుడన్న సత్యం తీసివేయదగింది కాదు. జీవితంలో ఢక్కామొక్కీలు తిన్న వాడు. వ్యక్తిత్వం కాపాడుకుని మహావ్యక్తిగా బ్రతకాలన్న ఆశయం కలవాడు. కనుకనే చివరికి నిర్మాతగా మారగలిగాడు. ఒక చిత్రం పూర్తిచెయ్యగలిగాడు. 'మల్లమ్మకథ' దాదాపు పూర్తి అయిన సందర్భంలో ఆయన పత్రికల వారికి కల్పనా ఆఫీసులో ఒక గొప్పవిందు యిచ్చి సత్కరించారు. మంచి మనిషి, సాధు స్వభావం గలవాడూ గనుకఆయన్ను ఆశీర్వదించడంలో తప్పులేదు. పైగా తీస్తున్నవాడు గనుక మంచి చిత్రమే తీశాడని పత్రికల వారికి కూడా ఒక నమ్మకం. రాగాపోగా అప్పుడప్పుడు సృష్టి వైరీత్యం ఏమిటో చెప్పలేం గనుక మంచివాళ్ళకు కూడా అవస్థలూ ఇబ్బందులూ సహజం. శ్రీ చెంచురామయ్య అస్వస్థతతో హాస్పిటల్లో వున్నారని తెలిసింది. ఆ మిత్రుడి ఆరోగ్యానికి భగవానుణ్ణి ప్రార్థిస్తున్నాం!

(11 వ పేజీ తరువాయి)

మైనదీ సిగ్గు లేనిదీ గనుక విడిపోయిన వాళ్ళు కలుస్తూనూ వుండగలరు. కలిసిన వాళ్ళు మళ్ళీ మళ్ళీ విడిపోతూనూ వుండగలరు. అందుచేత వీళ్ళను నమ్ముకుని బయటవాళ్ళెవరూ రైళ్ళు తగలబెట్టడం కేబిన్స్‌కు నిప్పంటించడంలాటి పనులు చెయ్యడానికి సాహసించరు. ఇక్కడ 'రాష్ట్రపతిపాలన' ప్రవేశ పెట్టడానికి అవకాశమే వుండదు. అందరూ బుద్ధిమంతులే గనుక ఆందోళనలు చెప్పుకోరెవరికీ!! •

ఎడిటర్స్ మెయిల్

[8 వ పేజీ తరువాయి]

ప్రతి స్త్రీ పెళ్ళి చేసుకోవాలి. మగవాడికి ఆ నిర్బంధం లేదు. ఎందువల్ల?

అది పూర్వం! ఇప్పుడు ముప్పయ్ ఏళ్లు వచ్చినా పెళ్ళి చేసుకోకుండా ఒళ్ళు పిటపిట లాడుతూ పెంచుకుని మన కంటె మూడడుగుల ఎత్తున మన ముందు వాళ్ళు నడిచిపోతుంటే జవా జవా జవాజవా జవాజవా వూగుతున్న ఆ బరువుల్ని చూసి మనమే అర్జంటుగా పెళ్ళి చేసుకోవలసిన యిబ్బందుల్లో పడిపోతున్నాం!

కె. వి. రమణమూర్తి, బిల్లుమడ.
మీరు మంజుల యింటి దగ్గర జై ఆంధ్ర పతాకం ఎగరేసినట్టు నాకు కల వచ్చింది. నిజమేనా?

ఎగరేద్దాం అనే అనుకున్నాను. కాని ఆమె సమైక్యవాది. మీలో మీరు యిలా కొట్టుకుచచ్చే పద్ధతిలో అసలు నే నేదీ కట్టుకోను. వున్నవన్నీ చించి పారేసి ఐ స్త్రీమే సవాల్‌గా బజార్లో నిలబడ తాను అని బెదిరించింది. దాంతో అవి డవి ఆవిడకి బ్రతిమాలి తిరిగి కట్టబెట్టి దండం పెట్టి బయటపడ్డాం!

మంగిలాల్, గుంటూరు.
మన సమాజానికి పునాది కుటుంబ వ్యవస్థ. కుటుంబ వ్యవస్థను మీరు సమర్ధిస్తే పక్కింటావిడ పల్లాలూ ఎదురింటావిడ ఎత్తులూ చూడలేరు. వాటిని గురించి ఆలోచించలేరు. ప్రతి వారి భావాలూ మీలా స్వేచ్ఛా ధోరణిలో పడిపోతే కుటుంబ వ్యవస్థే చిన్నాభిన్నమై పోతుంది. అసలు మీ ఆదర్శం ఏమిటి? జవాబిస్తారా?

కుటుంబ వ్యవస్థను గురించీ పవిత్ర జీవితాల్ని గురించీ ఆలోచించగల జాతి, గర్భ నిరోధ యాంత్రిక సాంప్రదాయాల్నీ నిరోధుల్నీ అనుమతించదు. ఏనాడు నిరోధ్‌లు విచ్చలవిడిగా మన కుటుంబ వ్యవస్థల మధ్యలో అమ్ముకుం దు కు సిద్ధపడ్డామో అంగీకరించామో ఆనాడే మన వ్యవస్థకు ఒక దరిద్ర స్థితి ఏర్పడింది. యీ ప్రచారాలూ సాధనాలూ మరింత ప్రచారమై మరింత మరింత వాడుకలోకి వచ్చాక, పెళ్ళి చేసుకుందాం కుటుంబ వ్యవస్థను గౌరవిద్దాం అనుకుంటే ఒక్క ఆడ పిల్లగాని మగ కుర్రవాడు గాని 'పవిత్రులు' మనకు దొరుకుతారా రానున్న కాలంలో—అన్నదానికి మీరు జవాబివ్వండి! 'కుటుంబ వ్యవస్థ'కు నిరోధ్‌లరాకతోనే పెద్ద బొక్కపడింది!

కె. దుర్గారావు, ఏలూరు.
మీకు కృష్ణ అంటే ఎందుకు అంతద్వేషం?

అంతకు పదింతల ప్రేమ వుంది గనక!

వి. అశోక్‌కుమార్, పెనమలూరు.
కృష్ణ ఆదుర్తికి లాగూ చొక్కా యిచ్చి (అంటే డైరెక్షన్ యిచ్చి) ఆ వెంటనే ఎందుకు తీసేసుకున్నాడు?



లీలారాణిలో యిన్ని వెడల్పులున్నాయనీ యింతింత ఎత్తులున్నాయనీ మనం ఏనాడూ వూహించలేదు. విచిత్ర బంధంలో ఆమె వున్నాయివేవీ కనిపించలేదు' కొత్త తారల్లో ఎక్కడెక్కడ ఏ యే భాగాల్లో వెడల్పు లెక్కువున్నాయో ఎత్తు లెక్కువున్నాయో పాతవాళ్ళు పసిగట్టలేరని నిరూపించబోతున్నారు తన 'బంగారు మనసులు'తో శ్రీ కె. ఎస్. రెడ్డి! నవ యువకుడు చంద్రమోహన్ సరసకు చేరగానే కనిపించే కొన్ని భాగాల చెమట్లనుబట్టి తక్కింది మనం పూర్తిగా వూహించుకోవచ్చు!

ఇరుకయిపోయినందువల్ల! విప్పేసే వరకూ 'లబో' మని రాగాలు తీశాడట పసివాడిలా ఆదుర్తి!

'కాలం మారింది' ప్ర యో జ నా త్మ క చిత్రమా....?

కాదని తేలిపోయింది!

కన్నెపిల్ల హృదయం ఎలాంటిది?

దొంగపిల్లిలాటిది. త్రాగాలని వుంటుంది. చప్పుడు కాకుండా త్రాగలేదు. త్రాగబోయి త్రొక్కుండా ఒలకబోసుకుని ఎవరికీ దొరక్కుండా ఒక్క గంతేసి పారిపోయే ఘట్టాలు అనేకం!

ఉమామహేశ్వర్, నందిగామ.
ఏ అమ్మాయి అయినా అందంగా కనిపించాలంటే ఆమెలో సౌష్టవాలు ముఖ్యమా? లేక చూసేవాళ్ళలో ఉేస్టు ముఖ్యమా?

అన్నిటికంటే ముఖ్యం అవసరం! అవసరం లేనప్పుడు అందాలు కనిపించవు!

సలాది కనకారావు, విశాఖ.
మధువుకూ మగువకూ తేడా ఏమిటి?

మొదటిది తీసుకున్న తర్వాత కిక్ యిస్తుంది. రెండోది వేసుకున్న తర్వాత కిక్ దింపుతుంది!

మోహన్‌కుమార్, నందిగామ.
శోభనం గదిలో మల్లెపూలు పళ్ళూ పాలూ మిఠాయిలూ పెడతారు. అవి అంత ఎసెన్షియలా?

అవును! మల్లెపువ్వులు మధ్య మధ్యలో వాసన చూసుకుంటూ బండి నడిపిస్తే పెట్రోలుపోసి తగలేసినంత ఉపద్రవం కనిపిస్తుంది వూపులో! యింక పళ్ళూ పాలూ మిఠాయిలూ అంటారా-తింటే అంతటితో చాలనుకుని పడుకోనివ్వవు. మళ్ళీ లేవగొట్టి నిలబెట్టి తొడ కొట్టిస్తాయి!

గుడివాడ అప్పలనాయుడు, విశాఖ.
శర్మగారూ! ఎడిటింగ్ అంటే ఏమిటి?

అనవసరమైనవాటిని కత్తిరించి పారేసి అవసరమనుకున్న రెండింటిని ఒకదానికొకటి అతికించి పారెయ్యడం! మా మంజులకు రోజూ అదే పని!

వసుంధరా జలంధర్, ఇల్లెందు.
స్త్రీని మూర్తీభవించిన దేవత అంటారెందుకని?

ఎంత బలమైన కోరికలైనా శక్తితో తీర్చగల దక్షతగలది గనుక!

గీతాంజలి పైకిరాలేకపోయింది. వాణిశ్రీకి వున్నదేమిటి? గీతాంజలికి లేనిదేమిటి?

గీతాంజలికి లేనివి రెండు. ఒకటి దూరదృష్టి. రెండు కసికసిగా చెయ్యవలసిన సడుచు కృషి!

కె. తిరుపతయ్య, ఇల్లెందు.
సోషలిజం వస్తుందన్న దానిమీద మీకు నమ్మకం వుందా?

సోషలిజమా నా బొందా? మన రాజ్యాంగంలో సోషలిజానికి స్థానం లేదు. ఒక వైపు ఫండమెంటల్ రైట్సు! మరొక వైపు సోషలిజం! యీ రెండింటికీ పొత్తేమిటో ఎలా సోషలిజం తెస్తారో అర్థం కాదు! అన్నీ అమాయికుల్ని నమ్మించే చొల్లుకబుర్లు!

40 ఏళ్ళు దాటినవాళ్ళు హీరోలుగా నటించరాదు అన్న శాసనం ఒకటి ప్రభుత్వం చేస్తే ఎలా వుంటుంది?

బాగానే వుంటుంది! కాని ఒక్కడూ మిగలడింక!

వి. కె. హరినాథ్, అదిలాబాద్.
మనిషి జీవితంలో అతిముఖ్యమైనదీ అతి విలువైనదీ యేది?

ఆత్మగౌరవం!

జె ఎస్. కె. ప్రసాద్. వాల్తేరు.
రోజారమణి కుమారి అయిందని వినడం తప్పితే లంగా జాకెట్లు ఒదిలి చీరకట్టిన జాడ కనబడ్డంలేదు. ఏమిటీ వింత?

చీరలో రాణించాలంటే మరికొంత ఒళ్లు కావాలి. అంతవరకూ ఎదిగీ యెదగని యౌవనాలకు లంగా జాకెట్లే సరైన ఎస్సెట్స్!

కె. శివాజీకుమార్, ఇల్లెందు.
ఇక్కడ ముగ్గురు పిల్లల తల్లి ఒకామె వుంది. కావటానికి ముగ్గురు పిల్లల తల్లే అయినా పదహారేళ్ళ కన్నెపిల్లలా కువకువ లాడుతూ వుంటుంది. సినిమాలంటే గొప్ప సరదా. పరిచయం (ఫీల్డుకి) చేస్తానంటే పంపిస్తాను?

పంపించండి. పిల్లల్ని మీరు చూసుకోండి. ఆవిడ సంగతి నేను చూసుకుంటాను. పైకొస్తే తెచ్చుకుంటుంది. రాకపోతే వచ్చేస్తుంది! సరా!!

సి. సుబ్బణాచారి, రాజమండ్రి.
మీ మహత్తర సుందరి మంజులను మన విలన్లు సత్యనారాయణ ప్రభాకరరెడ్డి ఒకే సారి మీదపడి బలవంతంచేస్తే ఏంచేస్తుంది?

తిరగబడుతుంది. వాళ్ళు చేసేదే తను చెయ్యడానికిసిద్ధపడిందనుకోండి. మనం యిద్దరు గొప్ప విలన్స్‌ను పోగొట్టుకున్న విషాదంలో పడిపోక తప్పదు!

యర్రమిల్లినరసింహం, వంటిమామిడి.
గడ్డు సమస్యలు ఏర్పడ్డప్పుడు మీరు ఎలా తట్టుకుంటారు?

ఎడిటర్స్ మెయిల్

వాట్లగురించి ఆలోచించడం అనే బుద్ధి తక్కువపని మానేసి!

వి. రవికుమార్, ఆదోని.
గత సంచికలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్ చరిత్రను చాలా చక్కగా చెప్పారు. ఆ చరిత్ర అంతా మీరు ఒకప్పుడు చదువుకున్నదా? లేక యిప్పటి కిప్పుడు స్టడీచేసి రాశారా?

మా చిన్నాన్న ధర్మమా అని పదేళ్ళు నిండకుండా పంచకావ్యాలూ చదువుకున్నాను. పదిహేను పదహారేళ్ళ వయస్సుకే 'హిందూ మహాయుగమూ' 'మహమ్మదీయ మహాయుగమూ' వంటి ప్రఖ్యాత చారిత్ర్యక గ్రంథాలు పదేసి సార్లు చదివి ఒదిలేశాను. మా మేష్టారు శ్రీ అయ్యగారి సూర్యనారాయణమూర్తి గారు స్వంతంగా ప్రారంభించిన వాణీ పఠన మందిరం ధర్మమా అని!

వై. బ్రహ్మయ్యగుప్త, వనపర్తిరోడ్.
ప్రయాణాల్లో కాగడా కొనుక్కోవడం మహా యిబ్బంది కలిగిస్తోంది. అందరూ తలో షీటూ లాక్కుంటున్నారు. ఇంటికి చేరేప్పటికి ఒక్క షీటూ మిగలడం లేదు. పంచ్ ఎందుకు చెయ్యకూడదు?

చెయ్యొచ్చు! కాని పంచింగ్ అంటే మా మంజులకు మంట! ఎప్పటికప్పుడు విడదీసుకుందుకు వీలుగా వుంటేనే అందంగా హాయిగా వుంటుందంటుంది!

సుంకర రామారావు ఎలమంచిలి.
నా మిత్రుడు ఒక ప్రసిద్ధ తారను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడు. వాడికి మీ సలహా?

నిర్మాతల సంఖ్యకంటె దర్శకులసంఖ్య బాగా పెరిగిపోయిందనీ ప్రస్తుతం ఎక్కడా 'వేకెన్సీ' లేదనీ చెప్పండి! సినిమాకి పనికిరావన్న ముఖాలకూ్కడా తీరుబడి లేదిప్పు డిక్కడ!

మోహన్‌కుమార్, నందిగామ.
ఎప్పుడూ ఎత్తులూ లోతులూ బరువులూ అంటూ సెక్స్‌ససాలా గుప్పించే మీకు పోలిటిక్స్‌లో ఎంత అనుభవంవుందో గత సంచిక ఎడిటోరియల్ చదివి గ్రహించి ఆనందించాను. నా అభినందనలు స్వీకరిస్తారా?

జయప్రకాష్ అశోక మెహతాలు ప్రారంభించిన పత్రిక యిది!

కాకినాడ చక్కని పొట్టవాలకూ కోనసీమ కొబ్బరికాయలకూ ప్రశిద్ధి! మరి మద్రాసు?

పిందిలోనే ఎండిపోతున్న సొరకాయలకు!

పాలెపు నరసింహం, ద్రాక్షారామ.
ఆంధ్రోద్యమాన్ని మన హీరోలు(సినిమా) సమర్థించినా సమర్థించకపోయినా కనీసం తాము తమిళులం కన్నడిగులం మలయాళీలం కామని తెలుగు పత్రికల్లో ఒక ప్రకటన యిస్తే బాగుంటుంది. ఏమంటారు?

పాము చావకుండా బడిత విరక్కుండా వ్యాపారం దెబ్బతినకుండా దశదిశలా చూచి ఆలోచించి చివరికో ప్రకటన యిచ్చారు 16 వ తేదీ ఆంధ్రపత్రికలో! అదీ హీరోలు కాదు. శ్రీ గుమ్మడిగారు! ఈ కృషికీ శ్రమకూ అభినందించక తప్పదు మీరు!

ఎన్. ఆర్. అవధాని, రాజమండ్రి.
సమ్మెలు-పోలీసు కాల్పులు-ప్రజల వీరోచిత పోరాటం-యిన్ని సాగుతున్నా మన తారలు వున్నచోటునుంచి కదలడంలేదు యీ ప్రత్యేక రాష్ట్రోద్యమంలో! వాళ్ళు ఆంధ్రులు కారా?


"సినిమావాళ్లు వచ్చారు గనుక యిన్ని లక్షలమంది చేరారు. ఇదంతా తారల మీద గ్లామరు తప్పితే ఆంధ్రోద్యమం కాదు" అనగలదు మన 'భవనం' జయప్రద రేపు! ఆంధ్రుల పోరాటం అత్యుజ్వలంగా సాగాలన్నా ఫలితం తొందర్లో సమకూడాలన్నా సినిమావార్ని ప్రస్తుతం ఆంధ్రులు ఎంత దూరంలో వుంచితే అంత మెరుగు!

అంజలీ పిక్చర్స్‌వారి 'భక్తతుకారాం' ఎలా వుంటుందంటారు?

పబ్లిసిటీ చూస్తుంటే చత్రపతి శివాజీ కళ్ళు కనిపించక తడుముకుంటున్నాడా అన్నట్టుగావుంది! మరో పోజులో శివాజీ గణేశన్ రాజనాలలా కనుపించారు! చూసి చెప్పుకుందాం!

యర్రమిల్లి నరసింహం,
ఒంటిమామిడి.
భార్యను అర్ధాంగి అంటాం. మరి ప్రేమికురాల్ని?

పూర్ణాంగి!



ఎంతవరకూ ఆగగలదో చూద్దాం అనుకున్నప్పుడే పడుకున్న ఆడపిల్ల అంత నిగ్రహంగా నిశ్చలంగా నిర్వృతిగా వుండగలదు. తుఫాను సృష్టిస్తాడు-ఒళ్ళుహూనమయి పోతుందన్న భయమున్నప్పుడే ఏ ఆడపిల్లయినా సరాసరి తనే ముందుగా పరుపుమీదకు చేరుతుంది. చంద్రమోహన్ ట్రై చేస్తున్నా చంద్రకళ అడ్డంగానే ఎందుకు పడుకుందో 'స్త్రీ'లో చూడండి!

ఎస్. వి. సుబ్బయ్య-రాజమండ్రి.
పొదుపు ఉద్యమం మీద మీ అభిప్రాయం?

అనుకుంటాం చెయ్యాలని—తీరా సమయం వచ్చేసరికి అణువణువూ ఆక్రమించుకుని పోతూనే వుంటాం. మనలాటి 'వేడి ఒళ్ళు' వాళ్ళకి సాధ్యం కాదు!

నేటి యువ తరానికి మీరిచ్చే సలహా ఏమిటి?

అంతా మీరే కాజెయ్యొద్దు—మేము అటు వచ్చినప్పుడు అందుబాటులో వుండేలా కొంచెం కొంచెమైనా ఆ మూలో యీ మూలో మిగులుస్తుండమని!

పి. వి. ఎస్. ఎన్. మూర్తి-కొత్తకోట.
'జీవన తరంగాలు' 'ప్రేమనగర్'కు ఏ మాత్రం తీసిపోదని అంటున్నారు శ్రీ రామానాయుడు! కనుక మీకు 'జీవన తరంగాలు' ప్రకటన కూడా రాదు. పందెం కాస్తారా?

కాస్తాను—ప్రకటన యివ్వక పోయినా ఆ చిత్రం నెల్లూరు పోయి చూసి రావడానికి కారిస్తారు! ప్రకటనలకూ మనిషికీ సంబంధం లేదాయన విషయంలో!

నల్ల బాబూరావు-బ్రాహ్మణగూడెం.
మీ పాఠకుడు యర్రమిల్లి నరసింహం సంగతేమిటి? ఒకసారి విశాఖ అంటారు, మరోసారి కాకినాడ అంటారు, ఇంకోసారి ఒంటిమామిడి అంటారు. అసలాయనది ఏ వూరు?

అది నాకు అర్థమై ఛస్తేగా! అలా బొంగరంలా తిరుగుతూ వుంటాడాయన ఎక్కడా సంతృప్తి దొరక్క కావచ్చు. బ్రాహ్మణ గూడెంలో కూడా కనిపించవచ్చు, రోజూ బస్ స్టాండ్లు గాలించండి 'యర్రమిల్లి నరసింహం గారూ' అని కోట్లు బంట్రోతులా అరుస్తూ! పలుకుతాడనే నా నమ్మకం!!

కె. శంకర్-కాకినాడ.
రేప్ సీను తియ్యడంలో భానుమతి ఆదుర్తి కె. యస్. ఆర్. దాసుల్లో ఎవరిది అగ్రతాంబూలం?

శ్రీమతి భానుమతిదే. తక్కిన వాళ్ళు బట్ట లూడదియ్యకుండానే రేప్ చేయిస్తారు! ఎలా సాధ్యమో తెలియదు! భానుమతిది నేచురల్ ప్రోసెస్!

బి. జి రాజారావు-కర్నూలు.
ఈమధ్య ఒక సినిమా పత్రిక తారల పెదవులనూ కళ్ళనూ వేసి యివి ఎవరివో కనుక్కోండి అంటూ పజిల్సు నిర్వహిస్తోంది. మీరు కూడా వివిధ తారల శరీర భాగాలను వేసి అలాటి ఫజిల్సు పెట్టి వంద రూ॥లు బహుమానం యివ్వకూడదా?

ఇవ్వచ్చు. కాని అలాటి చీప్ టేస్టు కాదు నాది. వందాయాభై బహుమానాలంటే మనకసహ్యం. పెడితే అయిదు వేలో పదివేలో వే బహుమానాలు పెడతాను. అప్పుడు గాని నేను ప్రకటించే "అసలు" భాగాల్ని ఆనవాలు పట్టగల మేధావులు పట్టుబడరు. అసలు సంగతులెన్నో తెలుస్తాయి అలాటి పజిల్సు వల్ల....!

యర్రమిల్లి నరసింహం-కాకినాడ.
కాగడా విశాలంగా చూడ్డానికి నిండుగానే వుంటుంది. కాని రెండు మూడు సార్లు తిరగేసిన తర్వాత నలిగి పోయినప్పుడు అసహ్యంగా తయారౌతోంది. నలిగిన కొద్దీ సెక్సీగా కనుపించాలి గాని యిలా ముసలి దానిలా తయారైతే ఎలా?

ఎడిటర్స్ మెయిల్

ఆ బాధ నాకు తెలుసు గనుకనే పక్ష పత్రిక చేసి నెలకు రెండిస్తున్నాను. 'కొత్తది' తొందరగా రావాలని కోరుకుని 'వెరైటీ' లో ఆనందాన్ని అనుభవించండి!

బి. హెచ్. ఎస్. ఎన్. ప్రకాష్‌రెడ్డి, విజయవాడ.

విచిత్రబంధం చూశారా? చూడగానే మీరే మనుకున్నారు? సక్సెస్ అనుకున్నారా? ఫెయిల్యూర్ అనుకున్నారా?

నా ఉేస్టుతో జనంచూస్తే మహాసక్సెస్ అనుకున్నారు 'లంగాల' ఉేస్టుతో చూస్తే కొంచెంతగ్గుతుందనుకొన్నాను!

శ్రీ చిన్నపరెడ్డి ఉషశ్రీ అనే పత్రిక పెడుతున్నారట. కాగడా సేల్సు దెబ్బ తినదూ?

మరో కొత్త పత్రిక వచ్చిన కొద్దీ మన డిమాండ్ పెరుగుతుంది. అక్కకి బిడ్డ పుడితే చెల్లెలికి ఎత్తులు తగ్గుతాయా!

కె. శివాజీ కుమార్, ఇల్లెందు.

మీ గురువుకు పోటీగా మీ జర్నలిస్టులంతా కలిపి కరువు కాటకాలనిధి టూరుకు బయలుదేరకూడదూ?

కరువు కాటకాలతో చచ్చే జనం ఫిలిం పరిశ్రమలో వేలాది మంది వున్నారు. వాళ్ళకి పది రూపాయలు యివ్వడానికీ పక్కింటి పాపలకు పట్టెడన్నం పెట్టడానికీ గతిలేని (కరుణ) మేము దేశం మీద పడడం దేనికి! అలాటి పేరు కోసం గడ్డితినే అలవాటు జర్నలిస్టులకు ఏనాడూ లేదు!

మల్లేశందుస్స, వరంగల్.

ఉత్సాహంతోబాటు వినోదాన్ని వినోదంతోపాటు విజ్ఞానాన్ని యిచ్చే కాగడాను ఆఫ్టాల్ ఒక సెక్సు పత్రిక క్రింద జమకట్టే వాళ్ళని ఏమనాలి?

అది అక్కర్లేని వాళ్ళని! పాపం వాళ్ళని అలా వుండ నివ్వండి!

కె. శివాజీకుమార్, ఇల్లెందు.

ప్రశ్న వేయడం కష్టమా? సమాధానం యివ్వడం కష్టమా?


ఏదీ లేకుండా వూరికే కూర్చోవడం కష్టం!

బంగారు బాబుకు డబ్బుకు లోకం దాసోహం పోటీయా? ఎంత సాహసం? ఏమంటారు?

ధైర్యే సాహసేలక్ష్మి. రేపు ఏది ఏమిటన్నది మనం ముందుగా చెప్పగల రోజులు కావివి!

బిడిపంతులులో జానకి అంతడల్‌గా వుంది. ఎందువల్ల?

మేకప్ వేసుకొని సెట్స్‌కి పోవడం షూటింగు జరక్కుండా యింటికి చేరడం! తల నొప్పి వచ్చేసింది అందొక రోజున. తక్కిన ఆర్టిస్టుల ట్రబులువల్ల తను ట్రబులు పడింది!



ఈ మాత్రం కండున్న ఆడపిల్ల దొరికినప్పుడు పరుపులు శుద్ధ అనవసరం. అప్పుడప్పుడు కథాకథనం ఉధృత స్థాయిలోపడ్డప్పుడు అర్థాంతరంగా దెబ్బతీస్తూ వుంటాయి కొన్ని రకాల పరుపులు! కనుక యిలాటి ఘట్టాల్లో ఒక చాపా ఒక తలగడా ఎంతైనా ప్రశస్తం! ఉదయభాను బేనర్‌మీద శ్రీ ఆనందమోహన్ సమర్పిస్తున్న "నిజరూపా"ల్లో సుందరఘట్టం!

హరిహర, ఒంగోలు.

శోభన్‌బాబు దద్దోజనం. కృష్ణ చక్కెర పొంగలి. ఏమంటారు?

రెండోది ఎక్కువకాలం నిలవుండదు. మొదటిది వూరిన కొద్దీ రుచి వస్తుంది!

రామకృష్ణ గీతాంజల్ని పెళ్ళి చేసుకుంటాడని కొందరూ, రాజశ్రీని చేసుకోబోతున్నాడని కొందరూ అంటున్నారు. అసలు నిజం ఏమిటి?

పెళ్ళాడ్డానికి తగిన తీరుబడి మరో పదేళ్ళవరకూ తమకు లేదని చెప్పేశారా యిద్దరూ! వాళ్ళ సంగతి దేవుడెరుగు మన కసలు యిప్పుడున్న బిజీలో ఏది ఎక్కడుందో అర్థం కావడంలేదు అని నవ్వేశాడు రామకృష్ణ!

మోహన్‌కుమార్, నందిగామ.

శర్మగారూ! యౌవనోద్రేకం స్త్రీలో అధికమా? పురుషుడిలో అధికమా?

బిగినింగులో పురుషుడిలో అధికం. ఆ తర్వాత స్త్రీలో అధికం. రెచ్చగొట్టి ఒదిలిపెట్టి కాళ్ళు జాపేశాడో పీకి పిసికేస్తుంది!

జి. శంకర్రావు, తెనాలి.

గత సంచికలో పండంటి కాపురంలో కృష్ణ ధరించిన పాత్ర మరొకరు ధరిస్తే ఆ అందం వచ్చివుండేది కాదని ఒక పాఠకుడు అంటే రాజుబాబు నటించినా బాగుండేది అన్నారు మీరు. మీ దృష్టిలో రాజుబాబుతో సమానమా కృష్ణ?

మీరు కృష్ణను అభిమానిస్తున్నారు. నేను రాజుబాబును అభిమానిస్తాను. కామెర్ల రోగికి ప్రపంచం పచ్చగా కనిపిస్తుందన్నట్లు పక్షపాతాలతో కూడిన వెర్రి అభిమానాలు తలెత్తినప్పుడు నాకు రాజుబాబు అంతటి నటుడు మరొకడు లేడనిపిస్తే మీరు తప్పు పట్ట కూడదు! ఒకర్ని అభిమానించడానికి మీ కున్న రైట్ నాకు లేదనకూడదు!

కృష్ణ యీ రోజు మిమ్మల్ని కేర్ చేయడం లేదనుకునో మీ ప్రాపకంలేకుండా ఇంతటి స్థితికి వస్తున్నాడనో మీ దుగ్ధ. ఇదేనా మీ నిజాయితీ?

ఎల్లకాలం ఒకరి ప్రాపకంవల్లో డబ్బిచ్చి పబ్లిసిటీ కొనుక్కోవడంవల్లో ఆర్టిస్టుగా నిలబడే వ్యక్తి ఏనాడూ ఆర్టిస్టు కాలేడు. కృష్ణకు ఏర్పడ్డ అంతస్తుకూ అతడు సాధించుకున్న విజయాలకూ నిజంగా గర్వపడుతున్నది మీరు కాదు. నేను! అతడు అవస్థల్లో ఆరాటంలో ఆవేదనల్లో నలిగిన రోజున కూడా వున్నది మీరు కాదు! ఇప్పుడు పుట్టుకొచ్చాయి ఎక్కడ చూసినా అభిమానాలు. కనుక నా నిజాయితీని సందేహించే పరిస్థితికి ఏనాడూ ఎవరూ వెళ్ళరు! అందరం కలిసి మూకవుమ్మడిగా కాకా పడితే అంతటితోనే పతనం ప్రారంభమౌతుంది ఆ ఆర్టిస్టుకి!

టి. నారాయణ, కర్నూలు

మన సినిమాల్లో హీరో పూచపుల్లలా వున్నా ఏనుగుల్లాటి విలన్స్‌ని నలుగుర్నో పదిమందినో ఏక్‌దమ్మున చితగతంతాడు. ఇదే హాలివుడ్ చిత్రాల్లో అయితే అలాటి సందర్భాల్లో హీరో ఉపాయంతో తప్పించుకుంటాడు. మన నిర్మాతలూ దర్శకులూ వాస్తవికతను అసలు పట్టించుకోరు. ఎందువల్ల?

వాస్తవికతకుపోతే కొట్లాటలుండవు. కొట్టడంచేతకాని వాడు హీరో కాదు! ఇప్పుడు సృష్టి స్వారస్యం అంతా ఎంత గట్టిగా కొడితే అంత గుబ్బుగా వెంటబడ్డంలోనే వుంది!

వి. సుబ్బారావు, బి.ఎ. నర్సారావుపేట.

శర్మజీ, మీ మంజుల సుభద్రగా నేను అర్జునుడుగా నిన్న రాత్రి ఒక కలర్ కల వచ్చింది. నమ్ముతారా?

తప్పకుండా! కాని గెడ్డం ఎక్కడ అతుక్కుపోయింది!

"కుటుంబ" కథలు వాటికిఅర్థాలు!

మంచి కుటుంబం:— అనగా రామస్వామిగారిమొదటిపెళ్లాం చనిపోగా మిగిలిన పిల్లలు మరో యింట్లో కాపురం వుండుట.

ఒకే కుటుంబం:—అంటే రామస్వామి గారి యిద్దరు పెళ్ళాలూ ఒకే యింట్లో కాపురం వుండుట!

వుమ్మడి కుటుంబం;- అంటే ప్రసాద్, రాము, నాగు, ముగ్గురూ కలిపి ఒక్కమ్మాయితోనే కాపుర ముండుట!

నిండు కుటుంబం;—సావిత్రి మొదటి భర్తా, రెండో భర్త, కామేశ్వర్రావు మొదటి భార్యా, ఆయన వుంపుడుగత్తే ఒకే ఇంట్లో కాపురం వుండుట!

రెండు కుటుంబాల కథ:— సరోజను వదలిపెట్టిన శేఖర్ తన ప్రియురాల్తోనూ, శేఖర్‌ను వదలిపెట్టిన సరోజ తన ప్రియుడు చంద్రంతోనూ వేరువేరుగా కాపురముండుట!

—త్రివేణి రామక్రిష్ణ, కర్నూలు.

రివ్యూ

డబ్బుకు లోకం దాసోహం

హీరో పరపతిని దెబ్బ తియ్యటానికి ప్రతిపక్ష సభ్యులు ఒక యువతిని పంపించి "హీరోగారికీ నాకు ఇదివరకే పెళ్ళయింది" అని నలుగురి ముందూ చెప్పిస్తారు. కోర్టు వారు కూడా ఆమె అతని అర్ధాంగిగానే నిర్ణయించి తీర్పు యిస్తారు. మన కోర్టు లెంత దౌర్భాగ్యంగా పని చేస్తున్నాయో రుజువు చెయ్యటమే యీ నిర్మాత, దర్శకుల ఉద్దేశ్యమైతే వారి ప్రతిభకు మన జోహార్లు. దొంగతనానికి శిక్ష చెప్పటానికి కోర్టులవరకూ పోనక్కరలేదనీ,ప్రజలే ఉరి తీయవచ్చునీ కూడా సందేశ మిచ్చారు! ఇది ప్రజాస్వామ్యం, ప్రజలను మించిన న్యాయ స్థానం లేదని కథకులు అంటే మనం చెయ్యగలిగింది ఏమీ లేదు! లాటరీ టిక్కెట్లకు యిప్పటికే విపరీతమైన డిమాండు ఏర్పడి వుంటుంది. ఎంచేతంటే యీ చిత్రంలో హీరో ఒక లాటరీ టిక్కెట్టుతో (అదీ డబ్బెట్టి కొన్నదిగాదు) కోటీశ్వరుడుగా మారిపోతాడు!

చిత్రంలో కథ, దానికి తగ్గ మంచి ట్రీట్‌మెంటు లేకపోతే చిత్రాలు యెంత దౌర్భాగ్యంగా తయారవుతాయో అనటానికి అందమైన ఉదాహరణ యీ చిత్రం. యీ చిత్రంలో కథ వుంది. కాని దానికి తలా తోకా రెండూ లేవు. ముగిసినట్టే వుంటుంది కాని పూర్తి కాదు. ఎక్కడ మొదలు పెట్టి ఎక్కడ తేలుతుందో ఎవరూ వూహించలేరు. స్క్రీన్‌ప్లేలో ఏ మాత్రం పటుత్వం లేదు. సన్నివేశాలన్నీ వేటికవే విసిరేసినట్టు వున్నాయేగాని ఒక్కటీ అర్థవంతంగా లేదు. కథను ఎక్కడికక్కడ సాగదీసుకు పోయినట్టు అగుపిస్తుందే కాని, తర్వాత యేం జరుగుతుంది అనే ఉత్సాహం కలిగించలేకపోయారు. దర్శకుడి ప్రతిభకు గీటురాయి అనదగ్గ సన్నివేశం ఒక్కటి కూడా లేదు. సన్నివేశాలలో అధికభాగం అర్థరహితంగా, పేలవంగా వున్నాయి. లాటరీ టిక్కెట్టువల్ల హీరోకు ఎంత డబ్బు వస్తుందో మనకు తెలియదు! Western type లో రెండు మూడు బిల్డింగులు, పొడుగాటి కార్లూ వుంటాయి. లక్షలడబ్బు బీరువాలో మూలుగుతూ వుంటుంది! సూట్‌కేసుల్లో తిరుగుతూ వుంటుంది! హీరో భార్యగా నటించిన యువతిని చంపటానికి ఐదారుగురు వస్తాదులు నానా అవస్తలూ పడటం హాస్యాస్పదంగా వుంది. (అనుకోకుండానే యిలా ఒక హాస్య సన్నివేశాన్ని సృష్టించారు దర్శకులు! బలాత్కారం చేయడానికి వస్తున్న వ్యక్తి నుండి తప్పించుకోటానికి వూళ్ళోకి పరుగెత్తాలి గాని, జనసంచారం లేని అడవుల్లోకి పరుగెత్తడం (హీరో చెల్లెలు) ఏం రక్షణ యిస్తుందో ఆమెకే అర్థం కావాలి! త్రాగి కదలలేని పరిస్థితిలో ఆమెతో సమానంగా చెట్లు గట్లు దాటుకుంటూ విలన్ ఎలా పరుగెత్తాడో అసలర్థం కాదు! ప్రజలకు చందాగా హీరో యిస్తానన్న డబ్బు రాత్రికి రాత్రే యివ్వడం (తెల్లారితే ఆ డబ్బు మాయమవుతుందో ఏమో!) ఇంకెక్కడా చోటు లేనట్టు ఆ పెట్టెను గుడిలో దాచిపెట్టి ఊరంతా దానికి కాపలా పడుకోవడం విడ్డూరంగా వుంది. డబ్బు దొంగతనం కోసం దేవాలయంమీదికి ఎక్కిన సత్యాన్ని ప్రజలు అక్కడే చుట్టు ముడతారు. కాని ఆ పెట్టె ఎలా పోయిందో చివరకు ఏట్లో నీటిమీద ఎలా తేలుతుందో బ్రహ్మ రహస్యం! హాస్పిటల్లో చికిత్స పొందుతున్న దుర్గయ్య క్లైమాక్స్ సమయానికి చేతిలో గొడ్డలితో ప్రత్యక్షం కావడం మరీ విడ్డూరం! హీరోయిన్ పాత్ర చిత్రీకరణ చాలా వెలితిగా వుంది. ప్రథమార్థంలో హీరోతో కలిసి డ్యూయెట్టు పాడటానికీ, ద్వితీయార్థంలో హీరోను ద్వేషిస్తూ (ఎందుకో అర్థం కాదు) కథను పొడిగించటానికి ఉపయోగపడుతుందే కాని పరిపూర్ణ రూపకల్పన లేదు. తన కెంతో ఆస్తి వున్నట్టూ తను మేజర్ అయింది కాబట్టి ఆ ఆస్తంతా తనదేననీ ఒక సన్నివేశంలో చెపుతుంది. డబ్బున్న వాళ్ళంటే తనకు అసహ్యమని యింకొకసారి చెపుతుంది! మేనమామతో తెగతెంపులు చేసుకొని యింట్లోంచి వెళ్ళిపోయిన తర్వాత ఆమె జీవిస్తున్న వాతావరణంలో పేదరికం కనుపిస్తుంది! ఆ ఆస్తంతా ఏమయిందో! హీరోయిన్‌ను విలన్ (సత్యన్నారాయణ) యింట్లోనే బలాత్కరించటం కామెడీయన్ తన ప్రేయసితో యింట్లో పట్టపగలే డ్యూయెట్లు పాడటం సినిమా ఫార్ములా అయితే ఆ ఫార్ములా పుష్కలంగా వుంది యీ చిత్రంలో;



చీర తిరిగిన ఆ చుట్టుకొలతలు అనేక సందర్భాల్లో సామ్రాజ్యాల్ని సృష్టించాయి. మరెన్నో సందర్భాల్లో నాశనం చేశాయి. తగినంత చుట్టుకొలతలో అందాల్ని పొంగించుకోగలిగిన ఆడది సుతారంగా కాలుకూడా ఆ మాత్రం వంచి నిలబడగలిగితే ఆ ఒంపుల్లో లక్షలు కరగించుకునేవాళ్ళు లక్షమంది! శ్రీ రాఘవ నిర్మిస్తున్న 'తాత-మనవడు'లో విద్య!

సాంఘిక ప్రయోజనం, కళాత్మక విలువల మాటా అటుంచి కనీసం మూడు గంటల కాలక్షేపాన్ని కూడా కలిగించలేని తెలుగు సినిమాలంటే విరక్తి ఏర్పడుతుందంటే యిటువంటి ముదనష్టపు చిత్రాలే కారణం. మన పరిశ్రమ ఏనాటికీ బాగుపడే అవకాశాలు లేవు అని యీ చిత్రాన్ని చూసిన ఎవరైనా చెప్పగలరు. కె. వి. మహాదేవన్ సంగీతం అంటే నమ్మలేం. ఒక్క పాట కూడా విన సొంపుగా లేదు.

జమున పాత్రలను ఎన్నుకోవడంలో జాగ్రత్త పడకపోతే ప్రేక్షకుల అభిమానానికి దూరం కాక తప్పదు. పద్మనాభం రమాప్రభల హాస్యం పరమ విసుగు! రేలంగి పాత్ర దండగ! మిక్కిలినేని సత్యనారాయణ కొంత మెరుగు!

ఇ. టి. రామారావు, కావలి.

(చిన్న పత్రికలు సినిమాలమీద చక్కని విమర్శలు వ్రాయలేవు గనక కొందరు నిర్మాతలు తమ తమ చిత్రాల్ని యిటీవల కేవలం పెద్ద పత్రికలవారికే చూపించి రివ్యూలు వ్రాయించుకుంటున్నారు. కాగా కాగడా చూడని చిత్రాలమీద పాఠక రచయితల రివ్యూలనైనా ప్రచురించమని అసంఖ్యాకుల కోరిక. అభిమానాలూ, దురభిమానాలూ కనుపించని నిష్పాక్షిక సమీక్షల్ని ఆహ్వానిస్తున్నాం.—ఎడిటర్)



స్పెషల్ న్యూస్

సమీక్షా శిరోమణి సన్మానసభా విశేషాలు

ఆ రోజు "పనికిమాలిన పురం" చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించవలసిన రోజు. ఏనాడూ సినీ జీవుల వాసనకూడా ఎరుగని ఆ పురం మద్రాసునుండి విచ్చేసిన సినీ కళాకారులతో జర్నలిసులతో కళకళలాడుతూ వుంది. అంతటి అదృషం ఆ పురానికి పట్టటానికి కారణం ఏమిటయ్యా అంటే "కళాబలి" ఆ వూరివారు గావటమే. "కళాబలి" ని ఎరుగని వారు ఆంధ్రదేశంలో అరుదు. ఆయన సమీక్షలు అజరామరాలు. 30 ఏండ్లుగా చలన చిత్ర సమీక్షకడిగా కళామతల్లికి ఆయన చేస్తున్న సేవలకు ప్రతి ఫలంగా ఆ రోజు ఆయన స్వగ్రామమైన పనికిమాలిన పురంలో ఘనసన్మానం జరుగబోతూ వుంది. సాయంత్రం ఆరయ్యేటప్పటికి వూరి చివరవున్న "దండగ మహల్" జన ప్రవాహంతో క్రిక్కిరిసి పోయింది. రంగు రంగుల విద్యుద్దీపాలతో ఆప్రాంతం అంతా మేకప్‌లోవున్న ఆడ సినిమా తారలాగా మెరిసిపోతూ వుంది. సభావేదిక ఎత్తైన మెత్తని పరుపులతో కంటికి నిండుగా తెలుగు నటీమణులను జ్ఞాపకం చేస్తున్నది. సరిగ్గా ఏడు గంటలయ్యేటప్పటికి మంగళ వాద్యాలతో మన "కళాబలి" గారు వేదిక మీదకు తీసుకురాబడ్డారు. 16 ఏండ్ల జవ్వని ఒకతె ఆయనకు కుంకుమబొట్టు పెట్టి, చేతులకూ చెక్కిలికీ గంధాన్ని పులిమి, పన్నీటితో ఆయన పాదాలను కడిగింది. దుశ్శాలువను కప్పి పెద్దలు సత్కరించారు. వేదికమీద "కళాబలి" గారితో పాటు సభాధ్యక్షులు సొరకాయల సోమేశ్వరంగారు(ఆ వూరి మున్సిపల్ చైర్మన్); ముఖ్య ఉపన్యాసకుడు రంగేళి రంగబాబు (ప్రముఖ సినీ మాసపత్రిక "భామల భరతం" ఎడిటర్) ఆసీనులై వున్నారు. అధ్యక్షులవారు తన ఉపన్యాసంలో కళాబలి గారి సమీక్షలు తాను అనేకం చదివాననీ, ఆయన సమీక్షలు ఏ నిర్మాతనూ నొప్పించవనీ, అన్ని చిత్రాల ఎడలా సహృద్భావాన్నే ప్రదర్శిస్తారని యింతటి విశాల మనస్తత్వాన్ని సమీక్షకులందరూ అలవరచుకోవాలనీ ఉద్ఘాటించారు. అన్ని చిత్రాలకు విశేష లక్షణాలను అపాదించి వ్రాయగల నేర్పు వారి కొక్కరికే వుందనే పరమ సత్యాన్ని కూడా అధ్యక్షులవారు బహిర్గతం చేసి తన ఉపన్యాసాన్ని ముగించారు.

తరువాత రంగేళి రంగబాబు ఉపన్యాసం కొనసాగింది.

"మహాజనులారా! "కళాబలి" గారి కలంబలం మీ అందరికీ నేను చెప్పబూనడం సాహసమే అవుతుంది. పదేళ్ళుగా ఆయన సమీక్షలను అచ్చువేస్తున్న పత్రికాధిపతిగా ఆయనను గురించి కొంత చెప్పకతప్పదు. ఆయన సమీక్షలలో ఒక విశిష్ట లక్షణముంది. ఏదైనా చిత్రానికి ఆయన సమీక్ష వ్రాయటం ఆలశ్యమైతే, గతంలో ఆయన సమీక్షను ఏదైనా తీసుకొని పాత్రధారుల పేర్లను నిర్మాత దర్శకుల పేర్లను మార్పుచేసుకొని అచ్చువేసుకుంటే సరిపోతుంది. పత్రికాధిపతిగా ఆయన సమీక్షలలో నేను గ్రహించిన మహా సులభమైన పద్ధతి యిది. ఇంతటి సౌకర్యాన్ని తన సమీక్షల ద్వారా కలుగ చేస్తున్న వీరి ప్రతిభను ప్రశంసించాలంటే మాటలు చాలవు. మీ కందరికీ తెలియని యింకొక విషయం ప్రభుత్వంవారు ప్రబోధిస్తున్న సమానత్వ సిద్ధాంతాన్ని వీరు తన సమీక్షలద్వారా చాటుతున్నారు. అది ఎలాగంటే అన్ని చిత్రాలకూ ఒకే రీతిలో ఒకే పద్ధతిలో సమీక్షలు వ్రాస్తారు. ఏ నిర్మాతనూ నొప్పించరు. అందరి ఎడలా, అన్ని చిత్రాల ఎడలా సమభావాన్ని ప్రదర్శిస్తారు. జాతీయ నీతిని తన సమీక్షలద్వారా వెల్లడిచేస్తున్న వీరి తెలివిని ప్రభుత్వం గుర్తించి వచ్చే సంవత్సరంలో వీరికి కనీసం పద్మశ్రీ బిరుదునైనా ప్రసాదించాలని కోరుకుంటున్నాను. అలా చేసిననాడు ప్రభుత్వం తనను తానే గౌరవించుకున్నట్టు అవుతుంది" అని ఆయన ఉపన్యాసాన్ని ముగించారు. "కళాబలి" గారికి పద్మశ్రీ యివ్వాలని ఆయన ఉచ్చరించిన మరుక్షణమే గార్ధభాలు ఓండ్రపెట్టాయి. గుడ్లగూబలు కూశాయి. నక్కలు అరిచాయి. ప్రేక్షకుల కరతాళ ధ్వనులలో నోరులేని ఆ జంతువుల శుభాశిస్సుల నెవరూ గుర్తించలేదు.

తరువాత నటీనటుల తరపున శోకారావు మాట్లాడుతూ తనకు నటభీకర, నట భయంకర బిరుదులు వచ్చినపుడు కూడా తానింతగా సంతోషించలేదనీ, ఒక ఉత్తమ వ్యక్తికి సన్మానం జరుగుతుంటే తన మనసంతా ఆనందంతో నిండిపోయిందని చెప్పారు. "కళాబలి" గారి సమీక్షల గొప్పతనాన్ని ప్రస్తావిస్తూ, "పాత్రోచితమైన నటీనటులు తెలుగు భాషాలోనే ఎక్కువగా వున్నారు. కళాబలిగారి సమీక్షలన్నీ తిరగేస్తే పాత్రధారులందరూ పాత్రోచితంగా నటించారు అని రుజువవుతుంది. అంటే తెలుగు నటీనటులందరూ పాత్రోచితంగా నటించగల సమర్థులు. ఇతర భాషాలలో నటీనటులు ఎప్పుడైనా నటనలో విమర్శలకు గురయివుంటారు. కాని మన నటీనటులకా "దురదృష్టం" పట్టలేదు "కళాబలి" గారి లాంటి సమీక్షకులు ఉన్నంత కాలం తెలుగు సీమలో పాత్రోచిత నటీనటులు ఉద్భవిస్తూనే వుంటారు. వారందరి తరపునా "కళాబలి" గార్కి నా జేజేలు" అంటూ ఆయన తన ఉపన్యాసాన్ని కట్టివేశారు.

నిర్మాతల సంఘం తరపున, అనేక దౌర్భాగ్య కళాఖండాలు నిర్మించి ప్రేక్షకులను చిత్రహింసలు పాలుచేసిన శనేశ్వరా పిక్చర్స్ నిర్మాత పీడని ఖర్మారావు గారు మాట్లాడుతూ, "ప్రభుత్వంవారు ఉత్తమ చిత్రాలు నిర్ణయించేటప్పుడు "కళాబలి" గారి సమీక్షలనే గీటురాళ్ళుగా తీసుకోవాలి. ఆయన సమీక్షలు పరిశ్రమకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఎంతో మేలు చేస్తున్నాయి. వారి సమీక్షలు చదివిన ఎవరైనా మన చిత్రాలన్నీ "ఉత్తమస్థాయి" లో వున్నాయని, "కళ"మన చిత్రాలలోనే తాండవిస్తున్నదని అంగీకరిస్తారు. మన చిత్రాలన్నీ యింత కళాత్మకంగా వుంటున్నాయని వారి సమీక్షలే రుజువుచేస్తున్నాయి. ఆ క్రెడిట్ మన ప్రభుత్వానికీ చెందుతుంది. ముఖ్యోపన్యాసకులు రంగేళి రంగబాబు గారు చెప్పినట్లు ఆయన పద్మశ్రీ బిరుదానికి అన్ని విధాలా అర్హుడు. చిత్రాలలోని లోటుపాట్లను బట్టబయలు చేసి నిర్మాతలను కష్టాల పాలుచేసే దుర్గుణం వారికి లేదు. సమీక్షకులందరూ యీ గుణాన్ని పెంపొందించుకుంటే మన చిత్రాలు యింకా ఉన్నత స్థాయికి వెడతాయి. నిర్మాతలందరికీ యితోధిక సేవ చేస్తున్న వీరికి "సమీక్షా శిరోమణి" అనే బిరుదును మా నిర్మాతలందరి తరపునా నేను ప్రదానం చేస్తున్నాను. "నొప్పింపక తానొవ్వక" అన్నరీతిలో వీరి సమీక్షలు ప్రకాశించాలని నా అకాంక్ష." ఇంతటితో ఆయన ఉపన్యాసం ముగిసింది. ప్రఖ్యాతగాయకుడు "గాన శిరోభార" బిరుదాంకితుడు శ్రీ గార్ధభేశ్వరరావుగారి శోకంతో సభా కార్యక్రమాలు ముగిశాయి.

—ఇ. టి. రామారావు కావలి



తనకున్న సరుకేమిటో తనకు తెలిపిన ఏ ఆడపిల్లా ఎప్పుడూ ఎవడికీ విప్పి చూపించదు. అస్తమానూ అన్నీ వూడదీసి విప్పి చూపించే వాళ్ళని యిక్కడ తక్కువేముందో చెప్పమని ఛాలంజీ చేస్తున్నారు శ్రీ కె.ఎస్. రెడ్డి తన 'బంగారు మనసుల్లో'! అభినేత్రి జమున!

జమున కృష్ణంరాజులకు మరో చక్కని కథ

జాతికి నీతికి—రకాలంటూ ఉండవు. మానవజాతికి మానవీయత ఒక్కటే మహత్తర మైన నీతి. ఈ సత్యాన్ని నిరూపించుతుంది శ్రీ కల్పనాలయ రూపొందిస్తున్న చిత్రకథ. శ్రీమతి వాసంతి బి. ఏ; నిర్మిస్తున్న ఈ విచిత్ర సాంఘిక చిత్రానికి తమిళంలో దిగ్విజయంగా నడిచిన "కురత్తి మగన్" ఆధారం.

దీనికి పినిశెట్టి మాటలు ఆత్రేయ పాటలు వ్రాశారు. తన గమకాలతో గమత్తుచేస్తూ మత్తుగా మైమరపించి మురిపించగల యం.యస్. విశ్వానాథన్ సంగీతం ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత. ఈ చిత్రాన్ని బాపయ్య డైరెక్ట్ చేస్తున్నారు.

మాటా మంతీ

(టు సైడ్స్ ఆఫ్ ది సేమ్ కాయిన్)

ప్రభుత్వపాలన అక్రమంగా ఉన్నప్పుడు సంఘంలో స్వార్థపరులు అన్ని రంగాలలోను దోపిడీ విధానాన్ని కొనసాగిస్తూ వాళ్ల పబ్బం గడుపుకొంటారు. దుష్టశక్తులు విలయతాండవ మాడతాయి. అటువంటి పరిస్థితే ఈనాడు తెలుగు పత్రికా ప్రపంచంలో కూడా దాపురించింది. 'పత్రికా స్వాతంత్ర్యం' అని పొలికేకలు పెట్టే యీ రోజుల్లో ప్రముఖాతి ప్రముఖ పత్రికలు సాగించే కార్యకలాపాలు సమీక్షించవలసిన సమయం ఆసన్నమైంది!

పత్రికల ప్రభావం ఎవరూ కాదనలేని సత్యం. అయితే ఆ ప్రభావం ప్రజలను సక్రమరీతిలో ఆలోచింపజేస్తూ వాళ్ళ మానసిక వికాసానికి ప్రోత్సాహకరంగానూ ఉండవచ్చు, లేక వాళ్ళ బలహీనతలమీద వ్యాపారం సాగిస్తూ ఆలోచనా సరళిని పెడమార్గం పట్టించి చివరకు చిత్తక్షాళనం (బ్రెయిన్‌వాష్) కలిగించనూవచ్చు. రెండవ తరగతికి చెందిన దొంగ "కుటుంబ" పత్రికలు కొన్ని 'సభ్యత?' అనే ముసుగు వేసుకొని "కుటుంబ పత్రికలు"గా చెలామణి అవుతూ మానసికాభివృద్ధిలేని లక్షలాది వంటింటి మూఢస్త్రీలపైనా అదే బాపతు మగ జేజమ్మలమీదా నంగనాచి కబుర్లను చొల్లు క్రింద కారుస్తున్నాయి. ఆవాజమ్మలు వ్రాసే చెత్తనంతా చదివి చిత్తక్షాళనం కలిగించుకొని ఆనందపడటం శవ సంభోగం లాటిది!

లజ్జలేకుండా పాపపుకూడుతో బొజ్జలు పెంచే కొన్ని "కుటుంబ పత్రికల" అధిపతులు ఘరానా వ్యక్తులుగా చెలామణి అవుతున్నారు. వీళ్లే ప్రజల అభిరుచిని నిర్ణయించేది! వీళ్ళే రచయితలను తయారు చేసేది! వీళ్ళే సాహితీ రంగానికి ఎల్లలు ఏర్పరిచేది! ఇన్ని బాధ్యతలూ నిర్వహించే ఈ ఘరానా వ్యక్తుల అర్హతలు ఏమిటి? ధనమదంతో వీక్నెస్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేసే నేర్పు ఉండటమే వీళ్ళ అర్హత! ఎంత నీచానికైనా ఒడిగట్టి డబ్బు సంపాదించడమే వీళ్ళ ఆశయం!

టోకరాకొట్టి డబ్బు సంపాదించడం యీ రోజుల్లో ఒక ఘనకార్యంగా భావించబడుతున్నప్పుడు వీళ్ళ ఆశయాన్ని ప్రశ్నించడం సాహసమే కావచ్చు. కానీ పత్రికా నిర్వహణ ఎంత వ్యాపారమైనప్పటికీ అందులోనూ 'వ్యాపారనీతి' అనేది వుంటుంది. ఆ నీతిని పాటించకుండా కేవలం తమ స్వార్థంకోసం దృఢ మనస్కులు కాని ప్రజలను వంచించి వారి మానసికారోగ్యానికి భంగకరంగా పత్రికలను నిర్వహించే ఘరానా దొంగలను బట్టబయలు చేసే బాధ్యత వివేకవంతులైన అందరిమీదా ఉంది!

కొన్ని ప్రముఖ తెలుగు "కుటుంబ పత్రికల" గురించి నేను వెలిబుచ్చే అభిప్రాయాలు కొందరికి ఆగ్రహం కలిగించవచ్చు. కానీ వివేకమనే కళ్ళద్దాలతో ఈ పత్రికలను వీక్షిస్తే వాటి అసలు రంగు కనుగొనగలరు. ఈ వ్యాసంలోని విషయాలు అందరికీ తెలిసినవే; అందరూ అంగీకరించేవే' అయితే కాలక్షేపంకోసం ఈ పత్రికలను కొని చదవడానికి అలవాటు పడటంవలన ఆ మత్తులో వాస్తవాలను విస్మరించి పత్రికాధిపతులకు పాఠకులు పాచికలుగా ఉపయోగపడుతున్నారు!

అర్జా కృషకుమార్

తెలుగులో అనన్య ప్రచారం ఉన్న ఒక సినిమా మాసపత్రిక. సినిమాల గురించి పనికివచ్చే ఒక మాటా ఇందులో ఉండదు. సినిమా సమస్యలమీద గోడమీద పిల్లి వాటంగా ఎటూ తేల్చని విధంగా నంగనాచి తనంగా వ్రాసే పోలసీ యీ పత్రికది. పాఠకులకు చూడతగ్గ సినిమాలను 'రికమెండు' చేయదు. సినిమా సమీక్షలకు బదులు అడ్వర్‌టైజు మెంటులాంటి ప్రివ్యూలు వేస్తారు. తమ స్వప్రయోజనంకోసం సినిమా తారలను పిచ్చిగా 'గ్లామరైజు' చేసి పాఠకలోకానికి "తార్చడమే" ఏకైక ఆశయం! ఇంకో విశేషమేమంటే — బహుమతి పొందిన చిత్రాలగురించి మాత్రమే పాఠకులకు పరిచయం చేస్తూంటారు! ప్రభుత్వం గుర్తించి బహుమతి ఇచ్చేంతవరకూ పాపం వీళ్ళకు కూడా తెలియదు ఏదిమంచి చిత్రమో! తారల పడకటింటి ముచ్చట్లూ పుట్టినరోజు వేడుకలూ, 'అవుట్‌డోర్ షూటింగు'ల్లో వాళ్ళ పనికిమాలిన అనుభవాలూ, ఫలానా తారకు గోంగూర పచ్చడి ఇష్టం, ఇంకో తారకు వంకాయపులుసు ఇష్టంలాంటి చచ్చు కబుర్లూ, వంటి పవిత్ర విషయాలే ఈ పత్రికల్లో మనం చూడగలం! ఏ తార ఇంట్లోనన్నా పొరపాటున పిల్లి ముట్టు అయితే, వెంటనే అందులో రెండుపేజీలు కేటాయించబడతాయి! వర్థమానతార నిస్సారమైన జీవిత చరిత్రలో మరికొంత తమాషా! ఇటువంటి చెత్తనంతా ఖరీదైన రంగులతో అచ్చువేయడం జాతీయ సంపద దృష్ట్యా క్షమించరాని నేరం!

కుటుంబ పత్రికలుగా కొన్ని వార పత్రికలు సాధించిన అద్భుత విజయం! రచనకు పనికిరాని చాలామంది స్త్రీలను రచయిత్రులుగా తయారుచేసి వాళ్ళచేత 'ఫాక్టరీ'సరకు లాగా కథా, నవలా సరకును టన్నులకొద్దీ ఉత్పత్తి చేయిస్తున్నారంటే అది సాహిత్య చరిత్రలోనే ఆశ్చర్యకరమైన పరిణామం! ఈ నవలా మణులూ కథాకారిణులూ తమ అజ్ఞానంలో ఇంతింత చెత్తను ఉడకబెట్టి సెంటుమెంటుతో పోపుపెట్టి సంసారపు సొల్లు కబుర్లతో రమ్యంగా రంగరించి వండిన సాహిత్యపు వింతవంటకాలను లక్షలాది దేవయ్యలనూ దేవమ్మలనూ రంజింపజేయడానికి నిరంతరం దండిగా ఈ "కుటుంబ పత్రిక"ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ కాలక్షేపం సరుకు తయారు చేయడానికి రచయిత్రికీ లేక రచయితకూ కావలసిన ఏకైక అర్హత సాహిత్యపు విలువలు గురించి ఏమీ తెలియకపోవడం! ఈ రచయితలకు ఒకవేళ పొరపాటున సాహిత్యపు విలువల గురించి జ్ఞానోదయం కలిగితే, ఆ క్షణం నుండి వీళ్ళు తమ రచనా వ్యాసంగానికి స్వస్తి చెప్పగలరు. అయితే మనకు ఆ అదృష్టంలేదు. అలా జరగదు!

ఈ పత్రికలలో వ్రాసే 'రాతగాండ్రు' ఎప్పుడూ ఒకే మూసలో పరస్పరానుకరణ చేసుకొంటూ స్వంత కథలనే కొద్ది మార్పులతో తిరిగి తిరిగి వ్రాస్తూ అప్పుడప్పుడు వైవిధ్యంకోసం వాళ్ళకు సరిగా అర్థంకాని సమస్యలను బలవంతంగా లాక్కొచ్చి వాళ్ళ సంకుచిత పరిధిలో ఇమిడ్చి ఏవేవో భ్రమలకు లోనై ఆరేళ్ళ కుర్రవాని అవగాహనకంటె మించకుండా కథలలో చిత్రిస్తున్నారు! అంటే పత్రికల సంపాదకుల 'స్టాండర్డు'ను బట్టే రచయితలూనూ!

సినిమాలలో 'స్టార్ వాల్యూ' లాంటిదే మన సంపాదక మహాశయులు పత్రికా రంగంలో కూడా సృష్టించారు. 'ఆడ రచయిత'లకు (ఈ ప్రయోగానికి క్షమించాలి) ఎక్కడలేని 'గ్లామరూ' ఉంది. 'ఆడ పేరు' చూస్తే మన సంపాదకులు గంగ వెర్రులెత్తిపోతున్నట్లు కనిపిస్తున్నది!

వ్యాపారస్తులు తమ అమ్మకాలను పెంచుకోవడానికీ ప్రజలను వంచించడానికీ 'పోటీలు' 'బహుమానాలు' మొదలగు తమాషాలు చేస్తూంటారు. మన పత్రికాధిపతులు ఈ పద్ధతిని కూడా ప్రవేశపెట్టారు. పత్రిక 'ప్రెస్టేజి' పెంచుకోవడానికీ పాఠకులను మరింత మభ్యపెట్టడానికీ ఒక ఎత్తుగడగా ప్రతి సంవత్సరం లాటరీమాదిరిగా ప్రచురణార్హత లేని సామాన్య కథలకు వేలకు వేలు బహుమానాలు ప్రకటిస్తున్నారు. ఈ విధంగా అదే ఉత్తమ సాహిత్యమనే భ్రమను పాఠకులకు కలిగించి సాహిత్యాన్నే గేలి పట్టిస్తున్నారు!

ఈ కొన్ని వారపత్రికలలోని కథాచిత్రాలు అంటే 'ఇల్లస్ట్రేషన్స్' చిత్రలేఖన కళకే అవమానకరంగా ఉంటున్నాయి. ఈ చిత్రాలు ఏదో అనవాయితీగా వేయడం తప్పితే వీటి ప్రయోజనం సంపాదకులకు ఏమాత్రం తెలిసినట్లు లేదు. (సన్నివేశ ప్రాముఖ్యాన్ని విస్తృతపరుస్తూ ఆ కథని ఇంకా ఆకర్షవంతంగా, బాగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడటమే కథా చిత్రాల సార్థకత)

కథా చిత్రీకరణ 'కమర్షియల్ ఆర్ట్' కాదు. అది 'క్రియేటివ్ ఆర్టు'. చిత్రకళలో ఒక ప్రత్యేక కఠినతరమైన విభాగమది. ఈ తేడా తెలియని సంపాదకులు ఆ పనికి కమర్షియల్ ఆర్టిస్టులను నియోగిస్తున్నారు. ఒక అమ్మాయి ముఖం ఒక అబ్బాయి ముఖం సినిమా తారల పోలికలతో అలా ఇలా అమర్చి కథాచిత్రాల్ని కథతో సంబంధం లేకుండా సినిమా 'లేఅవుట్'గా లేక 'వాల్ పోష్టర్'గా మార్చివేస్తున్నారు! ఇదా 'ఇల్లస్ట్రేషన్' అంటే?!

సినీతారల ముఖ చిత్రాలతో అమ్ముడు పోయే వారపత్రికలలో "అనివార్యమైన సినిమా విభాగం" ఆ పత్రికాధిపతులపైన జాలి కొలిపిస్తుంది. వీళ్ళు దిగజారిన నీచ స్థితికన్నా యింక హీనస్థితి ఉండబోదు. సినిమా ప్రకటనలకు కక్కుర్తిపడి యీ పత్రికాధిపతులు సినీ సమీక్షలను భట్రాజు పొగడ్తలుగా మార్చివేశారు. ప్రతి తుక్కు చిత్రాన్నీ గొప్ప కళాఖండమని నీచంగా పొగడుతూ సమీక్ష అంటేనే అసహ్యం పుట్టేటట్లు చేస్తున్నారు. ఈ చెత్త సినిమాల పరమ చెత్త సమీక్షలద్వారా సమీక్షకులు పాఠకులతో పరాచికాలాడుతున్నారు. సినిమా వార్తలంటే వీళ్ళ దృష్టిలో ఏమిటో వీరందించే సినిమా 'న్యూస్'ను చూస్తే తెలుస్తుంది! 'నాగేశ్వరరావు మజ్జిగ తాగుతాడు' 'వాణిశ్రీకి చేపలకూర ఇష్టం' లాంటి కశ్మలాన్ని వార్తలుగా వాంతులు చేసుకొంటున్నారు. పాఠకులను ఉత్త 'ఫూల్స్'గా భావించకపోతే, ఇటువంటి అమేధ్యాన్ని ప్రకటించడానికి ఎంత గుండె ధైర్యం కావాలి! తారల గురించిన అల్పమైన వ్యక్తిగత విషయాలకు చిలువలూ పలువలూ కల్పించి ఏదో బ్రహ్మాండం పగిలినట్లుగా చిత్రించే తీరు ఈ పత్రికలకు రోగం తగిలినట్లుగా సూచిస్తున్నది!

వేటినయితే మనం 'అసభ్య' పత్రికలని భావిస్తున్నామో (హిందూనేశన్ మొ॥) వాటికన్నా లక్షల సంఖ్యలో అమ్ముడు పోయే ఈ "కుటుంబ పత్రికలు" సంఘానికి ఎనలేని హాని కలుగజేస్తున్నాయి. ఈ రెండు రకాల పత్రికలూ నిజానికి 'Two sides of the same coin!'

సంఘంలో అస్థవ్యస్థ మానసిక స్థితి ఎప్పుడూ స్థిరంగా ఉంటుంది. ఈ దశలో ఉన్నవారిని ఒక ఉన్నత గమ్యం వైపు మరల్చకుండా ఏ లక్ష్యం లేకుండా కేవలం ఆ స్థితిపైన అన్యాయంగా స్థిరమైన లాభాలకోసం వ్యాపారం సాగించే పెట్టుబడివర్గాల్ని పడగొట్టడానికి యీనాటి యువ లోకం నడుం కట్టుతారని ఆశిస్తాను. *

పసివాని పగ

యంగ్‌టర్క్స్‌వారి 'పసివాని పగ' మరో షెడ్యూలు పూర్తయింది. ఇప్పుడు 'డెన్ సెట్' పదిహేనువేల రూపాయల వ్యయంతో నిర్మించారు. రాజబాబు జ్యోతిలక్ష్మి యీ సెట్‌లో పాల్గొంటున్న అదనపు తారాగణం. ఈ సెట్‌లో జ్యోతిలక్ష్మిపై చిత్రీకరించనున్న పాట నొకదానిని యీ మధ్య రికార్డు చేశారు. కె. వి. యస్. కుటుంబరావు డైరెక్టు చేస్తున్న యీ చిత్రంలో విజయచంద్ర విజయలలిత మాస్టర్ ప్రభాకర్ ప్రభాకరరెడ్డి త్యాగరాజు సూర్యకాంతం హేమలత ముఖ్యనటులు.

నేను చూసిన సినిమాలు

మొన్న విశాఖ నవరంగ్‌లో "కొడుకు-కోడలు"కి ఫస్టుడే ఫస్టు షోకి వెళ్ళాను. "చేయి చేయి తగిలింది" అనే పాటకి సిగరెట్ కాల్చుకుందామని గేటుదగ్గిరకి వచ్చి సిగిరెట్ కాల్చుకుంటూంటే అదే పనిమీద ఇంకో ఇద్దరు అక్కడికి వచ్చి మాట్లాడుకొంటున్నారు అందులో ఒకతను—'22 సెంటర్లు సెంచురీ గ్యారంటీ—ఎంతైనా పందెం వేస్తాను" అన్నాడు. మరొకతను- "బంగారు బాబో!" అని అన్నాడు.

దానికి మొదటివ్యక్తి సమాధానం: "ఆ సినిమాకి స్పెషల్ ఏక్షన్లు ఉంటాయిలే—అదెలాగూ జూబిలీ—"అన్నాడు.

—ఆ స్పెషల్ ఏక్షన్స్‌కోసం పండుగ దాకా ఎదురుచూడాలి మరి!

పద్మశ్రీవారి 'కొడుకు-కోడలు' అనుకొన్నంత బాగాలేదు. కే. వి. మహదేవన్ గారి సంగీతంలోనూ ప్రథమార్థంలో శ్రీ నాగేశ్వరరావుగారి నటనలోనూ కొంచెం వెరైటీ ఉంది. ఫొటోగ్రఫీ బాగుంది.

—ఒక్కమాట! చిత్రం అంతా చూశాక మనకు సంతృప్తి ఇచ్చేది—శ్రీమతి లక్ష్మి నటన. ఆవిడ చలాకీగా హుషారుగా నటించి—అందర్నీ డామినేట్ చేసింది.

* *

రేప్‌సీన్లు లేని శ్రీ దాసుగారి దర్శకత్వం

శ్రీ యం. ఎస్. రెడ్డిగారు సమర్పించిన ఊరికి ఉపకారి'పై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వారి అభిప్రాయం—'మాస్‌ఎంటర్‌టైనర్' అని. అది నిజమే. ఆర్థికంగా విజయం సాధించే చిత్రమే యిది. శ్రీ చలం గారి ఆడవేషం-పాట-హైలెట్.

శ్రీ మల్లెమాల (అదే—ఎం. ఎస్. రెడ్డిగారు) రాసిన ఎంత మంచి వాడవురా-అనే పాట చాలా బాగుంది. అనువాద సంగీతమైనా "ఏమయ్యో రామయ్య ఎట్టాగున్నాదీ" అనే పాట వినడానికి బాగుంది. చిత్రంలోని వింత ఏమిటంటే శ్రీ కె. ఎస్. ఆర్. దాసుగారు (నాకు తెలిసినంతవరకూ) రేప్‌సీన్లు లేకుండా సినిమా డైరెక్టు చెయ్యడం! అయినా 'సై్పై' చిత్రం వాసన లేకుండా చెయ్యలేకపోయారు!!

చాలా సరదాగా ఉంటుందనుకొన్న పిచ్చాసుపత్రి పాట లేదు—ఎందుకు కట్ చేశారో మరి!!

* *

అదృష్ట జాతకుడు

నిజానికి సంగీత దర్శకులలో శ్రీసత్యం అదృష్టజాతకుడు. ఈ మధ్య ఆయన సంగీతంలో తయారయిన పాటలు హిట్ అవుతున్నాయి. ఆయన ప్రతీ చిత్రానికీ విధిగా రెండు కాపీ పాటలు అందిస్తున్నారు—మిగతా పాటలుకూడా ఎక్కడో విన్నట్లే అనిపిస్తాయి. అయినా బాగా హిట్ అవుతున్నాయి—నిజంగా శ్రీ సత్యం-అదృష్ట జాతకుడే మరి!

* *

దాదాపు నాలుగేళ్ళ క్రితం—ఒక మిత్రునిద్వారా అప్పుడు నిర్మాణంలోఉన్న 'పాండవుల బాల్యకధ'లో ఘుమఘుమ సుమములు" అనే పాట విన్నాను. ఆ రికార్డు ఎప్పుడు విడుదల అవుతుందా—అని చాలాకాలంనుంచి ఎదురు చూస్తున్నాను. ఒకవేళ 'బాల భారతం'లో ఆ పాట రాగలదేమో నన్న అనుమానంతో ఆ సినిమాకి వెళ్ళాను. ఆ పాట లేదుకదా. నా అభిమాన సంగీత దర్శకులలో ఒకరయిన శ్రీ రాజేశ్వరరావుగారి సంగీతంకూడా సంతృప్తి నివ్వలేదు. చిత్రము పౌరాణికమైనా—నిర్మాతలు శ్రీ రాజేశ్వరరావుగారిని ఒక్క శాస్త్రీయ సంగీతమాలికకైనా - వినియోగించుకోలేకపోయారు.

పాటలలో చాలా బాగా నచ్చింది—'మానవుడే మహనీయుడు' అన్న పాట—

భీష్ముడిగా గుమ్మడి నటిస్తే బాగుండేది. (శ్రీ రంగారావుగారి స్టిల్స్ చూస్తుంటే ఆయన శకుని పాత్ర వేస్తున్నారా ఈ చిత్రంలో—అని—చిత్రం విడుదలకు ముందు ఒక మిత్రుడు కామెంట్ చేశాడు!)

* *

గుమ్మడి అంటే గుర్తుకు వచ్చింది—ఎప్పుడైనా—ఎవరైనా - ఒకఅమ్మాయిని ప్రేమించదలచుకొంటే అచ్చంగా మన సినిమాలలో గుమ్మడిగారి లాంటి తండ్రి ఉన్న అమ్మాయినే ప్రేమించాలి. 'ఊరికి ఉపకారి'—'కొడుకు-కోడలు" చూశాక ఈ అభిప్రాయం కలిగింది.

* * *

విశాఖపట్నంలో ప్రతీ సినిమాలోనూ-ఇంటర్వెల్ తర్వాతే — 'నగరంలోని చిత్రాలు' స్లైడ్స్ ఎందుకు వేస్తారు అని కొందరికి అనుమానం రావచ్చు!

ఇప్పుడు వస్తున్న చిత్రాలను చూశాక నాకు కలిగిన అభిప్రాయము ఏమిటంటే—చిత్రం ప్రారంభించకముందే ఆ 'స్లైడ్స్' వేస్తే—టిక్కెట్టు డబ్బులుకూడా వదిలేసుకొని ఇంకో "పాత" చిత్రానికి పోతారని ప్రేక్షకుల అభిప్రాయమయి ఉండవచ్చు!

ఎమ్మెస్. మూర్తి, బి. కాం.
విశాఖ-2.

నాకు నచ్చిన ఘట్టాలు

కొడుకు కోడలులో వాణిశ్రీ చాలా స్లిమ్‌గా అందంగా వుంది. ముఖ్యంగా ప్రథమార్థపు రొమేంటిక్ ఘట్టాల్లో కరకుగా పదహారేళ్ళ కన్నెపిల్ల బిగువులుకనిపించాయి. ఎస్. ఆర్. ఏ. రాజమండ్రి.



అక్కడ పట్టుకున్నప్పుడే ఆడపిల్లకు ఎక్కడలేని పూనకమూ వస్తుంది. అరవై ఏళ్ళు వచ్చినా ఆ సంగతి మరచిపోని శ్రీ పుల్లయ్య ధన్యజీవి! ఆ తర్వాత ఆ పిల్ల ఎలా గిరగిరలు తిరిగి సెక్సులో ప్రవాహవేగాన్ని సృష్టిస్తుందన్నది 'కొడుకు-కోడలు'లో చూడచ్చు!



శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి. కుమారస్వామిదేవర
ట్రావెలర్స్ బంగాళారోడ్ తెనాలి. (A. P)
దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా కృశించుట శుక్లనష్టము, నపుంసకత్వము, ఒక దోస్‌తో ఎన్నడు కని విని ఎరుగనంత వీర్య స్తంభన కల్గి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది (స్వస్తులు) ఉబ్బసము, (దమ్ము) కుష్టు, బొల్లి చర్మవ్యాధులు, కడుపులో నొప్పి, చెవుడు పోస్టు ద్వారాకూడా గ్యారంటీగా చికిత్స చేయబడును.

(తెనాలి) ఫోన్ : 551

బ్రాంచి : 9D, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji Street, T. Nagar, Madras-600017, and Printed by D. Hanumantha Rao at Kranti Press, No. 12 Francis Joseph St, Madras-1.

KAGADA 20-1-'73 R. N. 8223/57 Regd. No.M. 7567 60 Ps.

కాగడా

ముల్కీ పాలిటిక్స్:డెవలప్‌మెంట్సు: కామెంట్

అల్లూరి సీతారామరాజు: డి.ఎల్.కు సూచనలు

బంగారుబాబు: గొప్పగా తీసేసిన అతి చిన్నకథ

ఆంధ్రలో ఆందోళనలు: నిర్మాతల హాహాకారాలు

పైకొద్దామనుకుని క్రిందే వుండిపోయా:కొత్త తార

